# గ్రంథాలయ సెమినార్ హాల్ పనుల పరిశీలన

**- పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**
**- హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**



**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి )**
గ్రంథాలయ సెమినార్ హాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలో గల జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని కలెక్టర్ పరిశీలించాలి. నిర్మాణ దశలో ఉన్న సెమినార్ హాల్ పురోగతి కోసం పూర్తిస్థాయిలో సహకరిస్తామన్నారు. పోటీ పరీక్షల సందర్భంగా ప్రి పేర్ అవుతున్న నిరుద్యోగులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, ఖజానా శాఖ అధికారి ఆకవరం శ్రీనివాస్, ఈ ఈ నరేందర్ రెడ్డి, డి ఈ జలీల్ ఖాన్, డబ్ల్యూఎంసి డి ఈ రవికుమార్ పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

శనివారం 12,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 13


# జనజీవన స్రవంతిలోకి 22 మంది మావోయిస్టులు



## - ములుగు జిల్లా ఎస్పీ ముందు లొంగుబాటు

**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ నిషేధిత సిపిఐ పార్టీకి చెందిన 22 మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోయి జనజీవ స్రవంతిలో కలిశారని ములుగు ఎస్పీ శబరీష్ తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ వెల్లడించారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా పోలీసులు, సిఆర్పీఎఫ్ 39 బెటాలియన్ అదికారుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం నిర్వహిస్తున్నటువంటి పోరు కన్న ఊరు మిన్న,మన ఊరికి తిరిగి రండి అనే కార్యక్రమం ద్వారా ములుగు జిల్లాలో లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసు కొని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని వివిధ హోదాలో పని చేస్తున్న 22 మంది నిషేదిత సిపిఐ మావోయిస్టులు ఏసీఎం-03,పార్టీ సభ్యుడు - 01,ఆర్పీసి కమిటీకి చెందిన 18 మంది,మొత్తం 22 మంది మావోయిస్టు సభ్యులు ములుగు జిల్లా ఎస్పీ ముందు లొంగిపోయారు.

**లొంగిపోయిన వారి వివరాలు**

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలం, యకన్నగూడెం గ్రామానికి చెందిన మడవి మాస, ఏసీఎం,(పి పి సీఎం) హోదాలో బెటాలియన్ నందు పనిచేస్తున్నాడు. ఇతను 2010సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో చేరి బెటాలియన్ కమాండర్ ఇడుమా ఆధ్వర్యంలో పనిచేస్తూ పలు హింసాత్మక ఘటనలలో పాల్గొనడం జరిగింది. ఇతను 2013 సంవత్సరంలో పార్టీ సభ్యుడు హోదా నుండి ఏ సిఎంగా ప్రమోషన్ పొందాడు. ఇతను మార్చి 2017లో బెజ్జి పోలీస్ స్టేషన్ పరిదిలో కొత్తచెరువు అంబుష్ ఘటనలో 12 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించిన సంఘటనలో, అదే సంవత్సరం ఏప్రిల్ నెలలో బుర్కపాల్ గ్రామం వద్ద రోడ్డు పనుల రక్షణ కోసం వచ్చిన సీఆర్పీఎఫ్ పోలీసులపై దాడి చేసి 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించన ఘటనలో ఏప్రిల్ 2021 సంవత్సరంలో టేకులగుర్మా గ్రామం వద్ద పోలీసులపై చేసిన దాడిలో డిఆర్జి/సిఆర్పీఎఫ్ జవాన్లు 24 మంది మరణించిన ఘటనలలో పాల్గొనడం జరిగిందని ఎస్పీ తెలిపారు. చత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మల్లంపేట గ్రామానికి చెందిన ముచ్చకి జోగా రామ్ఏజోగా పామెడ్ ఏరియా కమిటీలో ఏసీఎం హోదాలో పని చేస్తున్నాడు. ఇతనికి పార్టీ సభ్యుడు నుండి 2016 సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యుడిగా హోదా పొంది కోమటిపల్లి ఆర్టిసి కి మిలిషియా చీఫ్ గా పనిచేస్తున్నాడు. ఇతను 2017... వివరాలు 2లో..

# మహిళ ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం మంత్రి సీతక్క



**కొత్తగూడ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :** దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పథకం ఆధ్యాత్మిక, పర్యటక అభివృద్ధి ప్రాంతంగా శ్రీగుంజేడు ముసలమ్మ దేవాలయం స్త్రీ, శిశు, గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి, ధనసరి అనసూయ (సీతక్క) ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం దేశానికె ఆదర్శం అన్నారు, శుక్రవారం మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలో రేషన్ కార్డుదారుడు సిరబోయిన క్రాంతి కుమార్, వారి కుటుంబ సభ్యులు పద్మ, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అటవీ శాఖ అధికారి విశాల్, తదితర అధికారులతో కలిసి సీతక్క సన్న బియ్యం భోజనం చేశారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు చేదోడు, వాదోడుగా ఉంటుందని అన్నారు, ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు ఈ సన్న బియ్యం పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, మహిళ ఆర్థిక.. 2లో

# రైతులు ప్రజల.. ఆశీర్వాదంతో రాష్ట్రంలో సుస్థిర పాలన

## - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్



**మరిపెడ,ఏప్రిల్11(ప్రజాజ్యోతి) :**
కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యానికి సంబంధించి ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా ఇవ్వాలని,రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా కొనుగోలు కేంద్ర నిర్వాహకులు,అధికారులు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి ధాన్యం కొనుగోలు కేంద్రం, రాంపురం గ్రామంలోని జీవనజ్యోతి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రెండు గ్రామాల రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు భరోసా రైతు రుణమాఫీ సన్నాలకు బోనస్ రూపేనా సుమారు రూ. 4కోట్ల వరకు లబ్ధి చేకూరిందన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నటికీ రైతుల పక్షపాతి అని,గత ప్రభుత్వంలో మాదిరి దళారులంతా కొన్నాక కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం కాంగ్రెస్ నైజం.. 2లో..

## మహిళ ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సీతక్క



అభివృద్ధి కోసం ఉచిత బస్సు ప్రయాణం, 500కె గ్యాస్ పంపిణీ పథకం, వడ్డీ లేని రుణల ద్వారా మహిళలు వివిధ నూతన వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు, ఇప్పపువ్వు ద్వారా ఉత్పత్తి అయ్యే పదార్థాల ద్వారా మహిళలకు ప్రతి ఒక్కరికి ఎంతో ఆరోగ్యకరమైన పదార్థాలు తయారు చేయాలని సూచించారు, సోలార్ విద్యుత్ సరఫరా ప్లాంట్, వ్యవసాయ ఆధారిత వ్యాపారులతోపాటు వాణిజ్య వ్యాపారాలను ప్రారంభించాలన్నారు. కొత్తగూడ మండలం శ్రీ గుంజేడు ముసలమ్మ గ్రామ ఐక్య సంఘానికి 60 లక్షలు, వడ్డీ లేని రుణాలు, 25 కోట్ల బ్యాంకు లింకేజీ, గంగారం మండలానికి 15 లక్షల వడ్డీ లేని రుణాలు, పది కోట్ల బ్యాంకులు లింకేజ్ మంజూరు చేయడం జరిగిందన్నారు,శ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రకటించి 50 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలని, చుట్టుపక్కల అడవిని పెంపొందించాలని, ప్రభుత్వం, ఆలయ అభివృద్ధి కమిటీ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం అంతర్గత రోడ్ల అభివృద్ధి, త్రాగునీరు సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, క్యూలైన్ల నిర్మాణం, తదితర సౌకర్యాలు కల్పించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు, మహిళలకు, పౌష్టిక ఆహారం అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోషణా పక్షం, కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో వారికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు,కొత్తగూడ మండలం గాంధీనగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించి సామూహిక శ్రీమంతాలు, అక్షర అభ్యాసం, అన్నప్రాసం, చేశారు,అనంతరం ములుగు నియోజకవర్గం లోని కొత్తగూడ, గంగారం మండలాలు, జిల్లా అభివృద్ధి పై సంబంధిత అధికారులు పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అన్ని విభాగాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అటవీ శాఖ అధికారి విశాల్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిడబ్ల్యుఓ ధనమ్మ, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, స్థానిక తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్, జిల్లా అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. 51

## టూ వీలర్ ను ఢీ కొట్టిన ట్రాక్టర్ ఒకరి మృతి..



**దామెర, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** టూ వీలర్ ను ట్రాక్టర్ ఢీ కొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందిన సంఘటన హనుమకొండ జిల్లా దామెర మండలం తక్కళ్లప్పాడు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా ఆరెపల్లి కి చెందిన సుంకరి వీరేందర్ (60) తన మోటార్ సైకిల్ పై తన తల్లి గారి గ్రామం అగ్రంపహాడ్ గ్రామానికి వెళ్లి తిరిగి ఆరేపల్లి కి వస్తూ మధ్యాహ్నం అందాజ 2.30 గంటల సమయంలో తక్కళ్ళపాడు గ్రామ గవర్నమెంట్ స్కూల్ కు సమీపంలో రాగా అదే సమయంలో వెనుక వైపు నుండి ఓగ్లాపూర్ వైపు వస్తున్న జాన్ డీర్ ట్రాక్టర్, దానిని నడిపే డ్రైవరు ట్రాక్టర్ ను అతివేగంగా నడిపి మృతుడు వస్తున్న మోటార్ సైకిల్ కు డీ కొట్టి, మృతుని పై నుండి ట్రాక్టర్ వెళ్ళగా మృతునికి రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందినాడు. మృతుని భార్య సుంకరి అరుణ ఫిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. 72

## జనజీవ స్రవంతిలోకి 22 మంది మావోయిస్టులు

ఏప్రిల్ నెలలో బుర్కపాల్ గ్రామం వద్ద రోడ్డు పనుల రక్షణ కోసం వచ్చినటువంటి సీఆర్పీఎఫ్ పోలీస్ల పై దాడి చేసి 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించన ఘటనలో, పామెడ్ పిఎస్ పరిధిలోని ధర్మారం క్యాంప్ పై దాడి చేసిన ఘటనలో పాల్గొన్నాడు. ఈ ఘటనలో మావోయిస్టు పార్టీ బెటాలియన్ కు చెందిన కట్టమ్ దేవా,ముచ్చకి విక్రమ్,మడకం దేవా అనే ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. చత్తీస్ ఘడ్ రాష్ట్రం,బీజాపూర్ జిల్లాలోని తుమ్మిరిగూడ గ్రామానికి చెందిన తాటి జోగా పువ్వార్తి ఎల్ఓఎస్ డిప్యూటీ కమాండర్,ఏసీఎం హోదాలో పని చేస్తున్నాడు. ఇతను 2016సంవత్సరంలో పార్టీలోచేరి 2020సం. లో ఏరియా కమిటీ సభ్యుడిగా ప్రమోషన్ పొందాడు. ఇతను 2017లో జరిగిన బుర్కపాల్ దాడిలో 25 మంది సిఆర్పీఎఫ్ జవాన్లు మృతి చెందిన సంఘటనలో, అదేవిధంగా 2020లో జరిగిన మిన్పా దాడిలో 17మంది పోలీస్ సిబ్బంది మృతిచెందిన సంఘటనలో 2021 టేకులగూడెం దాడి 22 మంది పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో తోగ్గూడెం దాడి (2022)లో 2 డిఆర్ జి జవాన్లు మృతి చెందిన సంఘటనలో, ఇతగూడెం దాడి (2022)లో 1 పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో పాల్గొన్నారని ఎస్పీ వివరించారు. పూణేం సుక్కు,ఇతను 2010లో మావోయిస్టు పార్టీలో చేరి పార్టీ సభ్యుడిగా పని చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మావోయిస్టు పార్టీ కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ అధ్యక్షుడు అయిన కోరం పాపారావు, కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ సభ్యులైన రౌతు హన్మయ్య,హనుమ మడవి, వెట్టి వెంకన్న,మాససోడి, మడకం దేవ,మడవి జోగ,బీరబోయిన నారాయణ,సోడి మాసు,దూడి జయరాం,మజ్జి విజయ్,షూరిటీ రవన్న,కొత్తకొండ మజ్జి హైమావతి,కల్లూరి శాంత,కల్లూరి తిరుపతమ్మ,మజ్జి నాగరత్న, మజ్జి తిరుపతమ్మ,మజ్జి సుశీల సభ్యులు లొంగిపోవడం జరుగింది. వీరు మావోయిస్టులకు పోలీసుల సమాచారం,బియ్యం, కూరగాయలు,ఇతర వస్తువులు చేరవేయడం జరిగేది. ఈ సందర్భంగా అజ్ఞాతంలో పనిచేస్తున్న సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు,సభ్యులు స్వచ్ఛందంగా లొంగిపోయి తమ కుటుంబంతో ప్రశాంతంగా జీవించాలని,లొంగిపోయిన మావోయిస్టులకు జీవన ఉపాధి,పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల సదుపాయాలు అందించడానికి ములుగు పోలీస్ ఎల్లప్పుడు కృషిచేస్తుందని జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ,సిఆర్పీఎఫ్ పిఎంజి పంచమీలాల్, ములుగు డిఎస్పీ రవీందర్, వెంకటాపురం సిఐ కుమార్, పస్ర సీఐ రవీందర్, వెంకటాపురం ఎస్సై తిరుపతి, కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రజల.. ఆశీర్వాదంతో రాష్ట్రంలో సుస్థిర పాలన

### - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్



**మరిపెడ,ఏప్రిల్11(ప్రజాజ్యోతి)** కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యానికి సంబంధించి ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా ఇవ్వాలని,రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా కొనుగోలు కేంద్ర నిర్వాహకులు,అధికారులు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి ధాన్యం కొనుగోలు కేంద్రం, రాంపురం గ్రామంలోని జీవనజ్యోతి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రెండు గ్రామాల రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు భరోసా రైతు రుణమాఫీ సన్నాలకు బోనస్ రూపేనా సుమారు రూ. 4కోట్ల వరకు లబ్ధి చేకూరిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నటికీ రైతుల పక్షపాతి అని,గత ప్రభుత్వంలో మాదిరి దళారులంతా కొన్నాక కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం కాంగ్రెస్ నైజం కాదని, రైతు వరి కోతలు మొదలుపెట్టిన నాటి నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రంలో చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు పది రోజుల్లోపే వారి ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా గత పాలకులు క్వింటాలకు పది కేజీలు తరుగు తీసి రైతులను దోచుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాలు,మట్టి పెళ్లలు తూర్పార పట్టి నాణ్యమైన ధాన్యాన్ని ప్రభుత్వం తీసుకొని అంతే చిత్తశుద్ధితో రైతులకు బోనస్తోపాటుగా సకాలంలో నగదు చెల్లిస్తుందన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో రైస్ మిల్లర్లు మాత్రమే బాగుపడ్డారని,రైతులు మోసపోయారని ఆక్షేపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన,ప్రజాహిత సంక్షేమాలు, అభివృద్ధి సమపాల్లలో అందిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్ర ఆదాయం తక్కువ ఉన్నప్పటికీ ప్రజలపై భారం మోపకూడదన్న ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క ధరా పెంచకుండా ప్రజలకు సంక్షేమాలు అందిస్తున్నారు అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు పరోక్షంగా ఏడాది కాలంలోనే ఎంతో మేలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రామీణ స్థాయిలో బలోపేతం చేసే బాధ్యత ప్రజలే తీసుకోవాలన్నారు. నిరుద్యోగులను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించేందుకు రాజీవ్ యువ వికాస్ పేరుతో అర్హులైన యువతకు 50 వేల నుంచి 4 లక్షల వరకు చేయూతని అందించి వ్యాపార రంగంలో రాణించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. అంతేకాకుండా మహిళలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని,వర్షాలు పడే సూచనలు ఉన్నందున టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మాయిశ్చర్ అయిన వెంటనే కాంటాలు వేయాలని, రవాణాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. కాంగ్రెస్ మండల నాయకులు పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, రామసహాయం జైపాల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి,కోట వెంకట రెడ్డి,గండి వీరభద్రం,గండి రమేష్,ఎల్లంపేట, రామాపురం సిఎలు గండి రజిత శ్యాం, రాంపెల్లి వెంకన్న,సంఘం సభ్యులు ధనమ్మ,స్వప్న,కవిత,స్వరూప,గండి మంజుల,సైదులు,వెంకటమ్మ, ఈర్ల భాగ్యమ్మ,రామాపురం సంఘం అధ్యక్షురాలు పసుపులేటి శోభా యాదగిరి,కార్యదర్శి అలువాల ముత్తమ్మ,సహాయ కార్యదర్శి జ్యోతి సంజీవరెడ్డి, సుధగణి నీలమ్మ శీను, కంసాని లలితా వెంకట రెడ్డి,పట్ల బలమని,ఏవో వీరసింగ్,ఏపీఎం రాములు,ఏఈవో సాయిస్మృతీ,సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జాగటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు. 20

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

### - నివాళులర్పించిన అధికారులు ప్రజా సంఘాల నేతలు

కమలాపూర్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి న్యూస్ హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని స్థానిక సబ్ స్టేషన్ పరిధిలో ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పుల్లా కొమరయ్య మాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.



## పాపయ్యపేట గ్రామంలో చలివేంద్ర ప్రారంభోత్సవం



**చెన్నారావుపేటఏప్రిల్, 11(ప్రజాజ్యోతి):** చెన్నారావుపేట మండలం పాపయ్య పేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శి.రాజు ఏర్పాటు చేసిన చలివేంద్రంని ఎంపీడీవో.శ్రీ వాణి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయడం జరిగింది. పాపయ్య పేట ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి వాటర్ సమస్యలు ఉండకూడ దని అని.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీటీవో, డి ఈ ,ఏఈ ,స్పెషల్ ఆఫీసర్లతో.వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి. మాట్లాడడం జరిగింది వాటర్ సమస్యలు తెలియజేయడం మరియు వాటర్ సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరడం జరిగింది .గ్రామ పార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్. నెక్కొండ బ్లాక్ ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్. మాజీ వార్డ్ మెంబర్ మేడి సంతోష్. జిల్లా నాయకులు కన్నం సందీప్. ధన సింగ్. మాజీ వార్డ్ మెంబర్ చెన్నూరి స్వామి. కంచ అశోక్. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రుద్ర సేవా సమితి ఆధ్వర్యంలో బయ్యారం మండలంలో సేవ కార్యక్రమాలు




**బయ్యారం,ఏప్రిల్ , 11(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామ పంచాయతీ జనార్దనపురం గ్రామానికి చెందిన రుద్ర సేవా సమితి, రుద్ర ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు బయ్యారం మండలంలో విస్తరిస్తున్నారు. ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతు జంపాల పిచ్చయ్య (85) మృతి చెందారు.వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ,రుద్ర సేవా సమితి,రుద్ర ఫ్రెండ్స్ యూత్ తరుపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 50 కేజీల బియ్యం ఆ కుంటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు



**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ , 11(ప్రజాజ్యోతి):** శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినమహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పూలే చేసిన పోరాటాలు పాఠశాలల స్థాపన ద్వారా విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. పూలే దూరదృష్టి, సామాజిక సేవా దృక్పథం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఏదైనా మార్పు మనలో వచ్చాకే సమాజంలో మార్పు వస్తుందని విస్వసించిన వ్యక్తి జ్యోతీరావు పూలే అని అందుకే ఆయన అందరికి ఆదర్శంగా నిలిచారని అన్నారు.మహిళలకు విద్య ఎంతో అవసరమని భావించి తన భార్యను విద్యావంతురాలిని చేసి ఆమె ద్వారా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి శైలజ, డీఈఓ రాజేందర్, పరిశ్రమల శాఖ జిఎం.సిద్దార్థ, డిఆర్డీఓ నరేష్, ఇతర శాఖల జిల్లా అధికారులుతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్, 11(ప్రజాజ్యోతి):** బహుజన్ సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి జయశంకర్ జిల్లా ఇన్చార్జ్ వేల్పుగొండ మహేందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో అగ్రవర్ణాల కుట్రలను ఆధిపత్య ధోరణిలను ఎదురించి అణగారిన పీడీత వర్గాలకు విద్య ప్రాముఖ్యతను తెలియజేసి వారిలో చైతన్యం నింపి మహిళ అక్షరాస్యతకు పాటుబడ్డ గొప్ప త్యాగజీవి అని సత్యశోదకు సమాజాన్ని స్థాపించి బ్రాహ్మణీయ ఆధిపత్యాన్ని వ్యతిరేకించిన దీశాలి మహాత్మ జ్యోతిబాపూలే అని వారి పోరాట స్ఫూర్తితో రాష్ట్రంలో రాబోయే రోజులలో బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని అందుకు అణచివేయబడ్డ కులాలు సంఘటితమై రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు రాజ్ కుమార్, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మురారి, సదానందం, నియోజకవర్గ అధ్యక్షులు దామోదర్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

**-మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్**



**టేకుమట్ల ఏప్రిల్ , 11 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అరకొండ రాజయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ హాజరై పూలే చిత్రం పటానికి పూలమాల వేసి198 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వారు మాట్లాడుతూ పూలే అనగారిన వర్గాలతో పాటు,స్త్రీల అభ్యుదయానికి కృషిచేసిన మహానుభావుడిగా చరిత్రలో నిలిచారని గుర్తుచేశారు.వారు దళిత బడుగు బలహీనవర్గాలకు ఆసరాగా నిలిచి వారిని చైతన్యపరిచే విధంగా తన యొక్క జ్ఞానాన్ని అందించారు.ఆ మహానుభావునికి ఘనంగా జన్మదిన వేడుకలు భావితరాలకు తెలిసే విధంగా నిర్వహిస్తున్నామని అన్నారు.ఆయన చేసిన అనేక ఉద్యమాలు ఈ సమాజానికి ఎంతో దోహదపడతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో టిఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎల్కటి రాజయ్య,కార్మిక అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, ఎంఎస్పి అధ్యక్షులు పారనంది బిక్షపతి, సంగి రవి,గోదా బిక్షపతి,మాదుగుల వీరయ్య,మాదం కొమరయ్య,నాంపెల్లి వీరేశం, శాస్త్రాల కిరణ్, బండి రవి,బోనగిరి తిరుపతి,బొల్లపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే భావి తరాలకు సైతం మార్గదర్శకులు

**-బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



**వరంగల్ తూర్పు ఏప్రిల్ , 11 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిజెపి ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు కోమాకుల నాగరాజు మరియు మండల బిజెపి అధ్యక్షులు విప్ప సుధాకర్ ఆధ్వర్యంలో కాశీబుగ్గ, దేశాయిపేట లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయునికి ఘన నివాళులర్పించిన వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్.అనంతరం వారు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే గారని, అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే. సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం. పూలే ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం అర్పించే ఘన నివాళులర్పించి, పేద ప్రజలకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, గడల కుమార్, మాచర్ల దీన్ దయాల్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగికర్ అనిల్, అధికార ప్రతినిధి సాగర్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోవింద్ సింగ్, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, డివిజన్ అధ్యక్షులు సతీష్, శ్రీనాథ్, బిజెపి నాయకులు కోట సతీష్, ప్రభాకర్ గుప్తా, ప్రభాకర్, కందుకూరి శ్రీనివాస్, మల్లికార్జున్, ప్రభాకర్, రాఘవాచారి ,బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా పూలే గారి జయంతి

**- మాజీ శాసన సభ్యులు నన్నపునేని నరేందర్**

**వరంగల్ తూర్పు ఏప్రిల్ , 11(ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, రాబోయే రజతోత్సవ మహాసభలను పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 42వ డివిజన్లో ఒక విశిష్టమైన సన్నాహక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం కొంతం మోహన్ గారి అధ్యక్షతన నిర్వహించబడగా, ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు శ్రీ నన్నపనేని నరేందర్ గారు హాజరయ్యారు. అంతరం ఈరోజు శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి మహాత్మ జ్యోతి రావు పూలే గారి త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ, సామాజిక కార్యకర్తగా వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘసంస్కర్త పూలే ,బావి తరాలకు సైతం మార్గదర్శకుడిగా సమాజంలో వివక్షకు తావులేదని సామాన్యత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా ఆ దార్శనీకుడికి ఇవే మా ఘన నివాళులు..అనంతరం , బీఆర్ఎస్ పార్టీ గత 25 ఏళ్లుగా తెలంగాణ ప్రజల ఆశయాలకు అంకితమై పనిచేస్తోందని, పార్టీ సాధించిన విజయాలు ప్రతి కార్యకర్త గర్వపడేలా ఉన్నాయని అన్నారు. రాబోయే రజతోత్సవ మహాసభలు ప్రతిఒక్క కార్యకర్తకు పండుగలా మారాలని, ఎల్కతుర్తిలో జరిగే ఈ సభను అద్భుతంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని, సభకు హాజరయ్యే ప్రతి కార్యకర్త కోసం మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు, భోజన సదుపాయాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి సభలో పాల్గొని పార్టీ ఐక్యతను చాటాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు మరియు మహిళా నాయకురాలు, యువజన నాయకులు, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. 42వ డివిజన్ నుండి పెద్ద ఎత్తున గులాబీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.భవిష్యత్ బీఆర్ఎస్దే గులాబీ శ్రేణులు భరోసాగా ఉండాలి అనే నినాదంతో, రాబోయే సభకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలు సంకల్పబద్ధంగా నిర్ణయించారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం స్ఫూర్తిదాయకం

-పూలే ఆశయ సాధన కోసం కృషి చేస్తాం

-స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త



**రాయపర్తి, ఏప్రిల్ , 11(ప్రజాజ్యోతి):** సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిమ రావు పూలే అని రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని కొలను పెల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొని యాడుతు జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తామని ఆయన జీవితం ప్రజలందరికీ స్ఫూర్తి దాయకం అన్నారు. స్త్రీ విద్య కోసం అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, రాగన్న గూడెం మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మద్దెల వెంకటేష్ పాల్వంచ కోటేశ్వర్ మండల పార్టీ ముఖ్య కార్యకర్తలు గ్రామ ప్రజలు యువకులు నివాళు లర్పించి,దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి



**రాయపర్తి, ఏప్రిల్ , 11(ప్రజాజ్యోతి):** బిజెపి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తుంది. గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకుపోవ దానికి, అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలి.ప్రజాస్వామ్య పరిరక్షణకై అందరూ ముందుకు రావాలి.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి.రాజ్యాంగాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉంది అని పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్ మాజీ టీపీసీసీ కార్యదర్శి ముఖ్య నాయకులు బిల్లా సుధీర్ రెడ్డిఅన్నారు. శుక్రవారంరాయపర్తి మండలం లోని ఆరెగూ డెం, కొలన్ పల్లి, జయరాం తండాలలోజై బాపు జై భీమ్ జై సంవిదాన్ మండల పార్టీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోటీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడు తు ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.జై బాపు.. జై భీమ్..జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలతో కలిసి గ్రామములో కలియ తిరిగి గ్రామ రచ్చ బండ ఆవరణలో రాజ్యాంగం పై బీజేపీ చేస్తున్న కుట్రను ప్రజలకు వివరించి చెప్పడం జరిగింది.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్లి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగిందని అన్నారు. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుటకు, పౌరులందరికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, భావము, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనలతో కూడిన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను, అంతస్తులోను,అవకాశము లోను సమానత్వ మును చేకూర్చుటకు, అందరిలో వ్యక్తి గౌరవాన్ని, దేశ సమగ్రతను, తప్పక తీసుకొచ్చే సౌభ్రాతృ త్వాన్ని పెంపొందిం చుటకు సత్యనిష్ఠా పూర్వకంగా తీర్మానించుకుని, రాజ్యాంగ పరిషత్ 1949వ సంవత్సరం నవంబరు 26వ తేదీన ఆమోదింపబడి, చట్టబద్ధం చేయడం జరిగింది అన్నారు. భారత రాజ్యాంగన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉందన్నారు.మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుమాచర్ల ప్రభాకర్, వెంకటేష్, సురేందర్ రావు కోటేశ్వర్ మహమూదు. రియాజ్, అఫ్రోజ్, ఫెరోజ్,మండల పార్టీ నాయకులు, ఆరెగూడెం, కొలన్ పల్లి, జయరాం తండా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే

-199వ పూలే జయంతిలో రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ..

-ములుగు రోడ్డు లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి సురేఖ, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కలెక్టర్లు డాక్టర్ సత్య శారద ప్రావీణ్య



**వరంగల్, ఏప్రిల్ , 11(ప్రజాజ్యోతి):** సమాజంలో అన్ని వర్గాల సమానత్వం కోసం పోరాడిన మహనీయులలో మహాత్మా జ్యోతిబా పూలే ఒకరని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు జంక్షన్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి కే ఆర్ నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ఆనాటి సమాజంలోని రుగ్మతలను పారద్రోలడానికి ఉద్యమిస్తూ భవిష్యత్ తరాలకు మార్గం చూపిన మహనీయుల్లో జ్యోతిబాపూలే ఒకరని పేర్కొన్నారు. అంటరానితనాన్ని రూపుమాపేందుకు, విద్యా విషయంలో పూలే దంపతులు చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. సమానత్వం కోసం వారు చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. మహిళలు విద్యావంతులు కావాలని చెప్పిన మొదటి వ్యక్తి జ్యోతిబా పూలే అని అన్నారు. జ్యోతిబాపూలే సతీమణి అయిన సావిత్రిబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలను అందించారని, పూలే దంపతులు ఆనాడే బాలికల కోసం విద్యాలయాన్ని స్థాపించి బాలికలు చదువుకోవాలని అవగాహన కల్పించారని గుర్తు చేశారు. సమాజానికి జ్యోతిబాపూలే అందించిన సేవలను ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ లాంటి వారు ముందుకు సాగారని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేశారని, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారని పేర్కొన్నారు. సమాజంలో అభివృద్ధి అనేక సంస్కరణలు తీసుకువచ్చి చరిత్రలో పూలే దంపతులు నిలిచారని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలను చేసిన మహనీయుల కృషి ఫలితంగానే మనం ఆ ఫలాలను పొందుతున్నామన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు హక్కులు కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి అమలు చేస్తున్నామని అన్నారు. మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, హనుమకొండ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించండి



**చెన్నారావుపేటఏప్రిల్ , 11(ప్రజాజ్యోతి):** చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం వన్ లో ఆర్, బి ,ఎస్ ,కే ,వారి ఆధ్వర్యంలో ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య అధికారి శ్రీదేవి హాజరై మాట్లాడుతూ చిన్నపిల్లలను ఎలక్ట్రానిక్ వస్తువుల నుండి, మరియు సెల్ ఫోన్ల వాడకానికి దూరంగా ఉంచాలని వారు అన్నారు, పిల్లలకు ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తినిపించాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జూలేక, అంగన్వాడి టీచర్ పి. విజయలక్ష్మి, మరియు తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు,పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 1

## అంధకార సమాజానికి వెలుగుని చూపిన సామాజిక వేత్త మహాత్మ జ్యోతిరావు పూలే

- మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి

-సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్



**చెన్నారావుపేట ఏప్రిల్ , 11(ప్రజాజ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రంలో జాగృతి విద్యానికేతన్ స్కూల్లో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అనంతరం సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే 1947వ సంవత్సరంలో దేశంలో అక్షరాస్యత 11 శాతం మాత్రమే, అంటే సమాజంలో సుమారు నూటికి 89% మందిని చదువుకు దూరం పెట్టడం జరిగింది , ఇలా చదువుకు దూరం చేయబడిన వారిలో అత్యధికంగా దళిత బహుజన కులాలకు సంబంధించిన వారే ఉండేవారు నాటి సమాజం పట్ల నిజాయితీ దృక్పథం కలిగిన ప్రతి ఒక్కరికి అర్థం అవుతుంది , దళిత బహుజన కులాల ప్రజలను స్త్రీలను చదువుకు దూరంగా ఉంచేందుకు అత్యంత తీవ్రమైన ఆకాంక్షలను శతాబ్దాల పాటు కొనసాగించారు భారతదేశంలోని మొదటి ఉపాధ్యాయుడిగా నిలిచారు మహాత్మ జ్యోతిరావు పూలే సామాజికవేత్త సంఘ సేవకుడు విద్యాసంస్థలను స్థాపించి భవిష్యత్తు తరానికి ఆదర్శంగా నిలిచారు ఇలాంటి మహనీయుల జయంతులు వర్ధంతులు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి ఈ కార్యక్రమంలో టీచర్స్ దేవి, శిరీష , కవిత, రేణుక, రాధిక, సృజన తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు దొమ్మటి వెంకటేష్ సోదరి శ్వేత వినయ్ కుమార్ల వివాహానికి శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు ఎలమంచి శ్రీనివాసరెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రంగారెడ్డి, నాగపురి సంతోష్ గౌడ్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బరిగతో బాధిన ప్రవేటు పంతులమ్మ, పాప వాంటిపై వాతలు



పర్వతగిరి, ఏప్రిల్ , 11(ప్రజాజ్యోతి): పర్వతగిరి మండల కేంద్రములోని లయోలా (ఇంగ్లీష్ మీడియం) హైస్కూల్ లో పర్వతగిరి గ్రామానికి చెందిన రూపాని సాయికుమార్ వర్షిని ల కూతురు లిప్సిక(5) ఎల్ కేజీ చదువుతుంది. రోజులాగానే శు క్రవారం ఉదయం స్కూలుకు వెళ్లిన లిప్సిక ను చిన్నపిల్ల అని చూడకుండా టీచర్ రమ కట్టెతో గట్టిగనే కొట్టడంతో ఒళ్లంతా వాత లు వచ్చాయి. ఇదే విషయాన్ని ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు, మేనమామ అయిన ఉపేందర్ కు తెలుపగా స్కూలుకు వెళ్లి యాజమాన్యాన్ని అడిగితే నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని, చిన్న పిల్లను కొట్టడం ఏంటని ప్రశ్నిస్తే కొట్టిన టీచర్ వెళ్ళిపో యింది రేపు వచ్చాక రండి ఏం జరిగిందో మీకే అర్థమవుతుంది అనడంతో వాపో యిన మేనమామ గతంలో ఒకటి రెండు సార్లు ఇలా జరిగినా కానీ యాజమాన్యానికి చెప్పిన ఏలాంటి స్పందిన లేదని అన్నారు. ప్రైవేటు యజమాన్యంపై అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

**లయోలా స్కూల్ యాజమాన్యం వివరణ**

చిన్నపిల్లని కొట్టడం చాలా తప్పు గతంలో మేము టీచర్లకు అందరికీ చిన్న పిల్లల్ని కొట్టద్దని టీచర్ పేరెంట్స్ మీటింగ్ లో కూడా చెప్పాము. ఆయన గాని కొడుతున్నారు. రేపు రండి మాట్లాడుకుందాం అని చెప్పి విద్యార్థి మేనమామకు చెప్పడం జరిగి ంది. మళ్లీ ఇంకోసారి ఇలాంటి సంఘటన జరగకుండా చూసుకుంటాం అన్నారు.

## మాజీ సర్పంచ్ కి పరామర్శ



కొడకండ్ల రూరల్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): మండలంలోని మొండ్రాయి గ్రామాన్ని చెందిన మాజీ సర్పంచ్ దొపాటి నరసయ్య తలకి,అదే గ్రామాన్ని చెందిన బచ్చు సత్తయ్యకి కంటి దగ్గర శస్త్ర చికిత్స జరగగా ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిలను తెలుసుకొని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,మండల గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ,యూత్ సోషల్ మీడియా,పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ లచ్చయ్యను పరామర్శించిన తహసిల్దార్ సైదులు



మరిపెడ,ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్టు జిన్నా లచ్చన్నను మరిపెడ తాసిల్దార్ డి. సైదులు శుక్రవారంపరామర్శించారు. మరిపెడ మండల కేంద్రంలోని ఎస్బిఐ వద్ద ఈనెల 9వ తేదీన జరిగిన ప్రమాదంలో జర్నలిస్టు లచ్చన్నకు ఎడమ భుజం విరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ అబ్బాయి పాలెం లోని లచ్చయ్య స్వగృహంలో పరామర్శించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన మేరకు విశ్రాంతి తీసుకొని పూర్తిగా కోలుకున్నకే ప్రజా సమస్యల పోరాటం జర్నలిస్టుగా కొనసాగించాలని సూచించారు. ఆయన వెంట ఆర్య శరత్ చంద్ర ఉన్నారు.

# సిఎమ్ఆర్ఎఫ్ చెక్కుల పంపిన చేసిన కాంగ్రెస్ నాయకులు

బయ్యారం,ఏప్రిల్ 11. (ప్రజా జ్యోతి): ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం సింగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు 2 లక్షల 45 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెక్కులు అందుకున్న లబ్ధిదారులు చాట్ల స్వరూప రాణి కి 30 వేలు,బానోత్ సువాలికి 20వేలు, చుంచు సరస్వతి 24వేలు,బానోత్ వల్య 51వేలు, కొండపల్లి రాజు 60వేలు,వడ్లమూడి మహేష్ 60వేలు అందించారు.. ఈ కార్యక్రమంలో సింగారం గ్రామ యువ నాయకుడు సపవత్ రాందాస్ నాయక్, గ్రామ అధ్యక్షుడు గంగావత్ రవి నాయక్, మాజీ ఎంపిటిసి గంగావత్ గోపాల్ నాయక్,చాట్ల వెంకన్న,చెరుకుపల్లి రవి,భానోత్ చంద్రు,బాధవత్ లాల్య,గంగావత్ భీముడు, కొత్తపల్లి సీతారాములు,గంగావత్ రాంకీ, గుగులోత్ మహేష్, గుగులోత్ వీరన్న,బాధవత్ గణేష్,చుంచు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాంబాబు, జినుగు వెంకన్న,కొండ తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి

**- బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య**



మరిపెడ,ఏప్రిల్11(ప్రజాజ్యోతి) మహత్మ జ్యోతిరావు పూలే స్పూర్తితో సామాజిక ఉద్యమాలను ముందుకు తీసుకొని పోవాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. జ్యోతిరావు 199వ. జయంతిని పురస్కరిం చుకుని సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ అంటరానితనం,కుల నిర్మూలతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియా డారు. సత్యశోదక్ సమాజ్ ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన యోధుడన్నారు. పూలే తన భార్యతో కలిసి స్త్రీ విద్య, హక్కులకై పోరాడుతూ నిమ్నకులాలకు అక్షర జ్ఞానం పంచాడన్నారు. నాటి సామాజిక పర దృష్ట్యా కొందరివద్దే బందీ అయిన చదువుల తల్లిని అట్టడుగువర్గాల అందివ్వాలని పాఠశాలలు ఏర్పాటు చేశాడని తెలిపారు. 1827లో ఇదేరోజున జన్మించిన పూలే భౌతికంగా మనమధ్య లేకపోయినా సమాజానికి వారుచేసిన నిస్వార్థ సేవలు మన భవిష్యత్తుకు బంగారు బాట వేసాయన్నారు. చదువుతోనే మనిషి అభివృద్ధి అవుతాడని నమ్మిన ఆయన అందరికీ చదువును నేర్పాలని కృషి చేశాడని అన్నారు. పూలే ఆశయాలకనుగుణంగా దేశంలో పుట్టిన ప్రతిబిడ్డా చదువుకోవాలని అందుకు ప్రభుత్వాలు కృషిచేయాలని సూచించారు. పూలే ఆశయ సాధన కోసం రాబోయే రోజుల్లో విద్యార్థి యువకులు మేధావులు పనిచేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కే. లింగన్న,వై. రాము బి. చిరంజీవి,రమణ,సుశీల,సాయిలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

వరంగల్ సిటీ, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి): ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు పరకాల శాసన సభ్యులు పరకాల రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రేటర్ 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్) పర్యవేక్షణలో రాజ్యాంగ పరిరక్షణ కొరకు శు క్రవారం కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర నిర్వహించారు. డివిజన్ లోని దుపకుంట గ్రామ పార్టీ అధ్యక్షులు జన్ను బాబు, స్తంభంపల్లి గ్రామ అధ్యక్షులు దుప్పా కమలాకర్ మరియు ఆదర్శ నగర్ అధ్యక్షులు రావుల యాదగిరి ఆధ్వర్యంలో 17వ డివిజన్ పరిధి దుపకుంట, స్తంభంపల్లి, ఆదర్శనగర్ గ్రామంలో వాడ వాడలా ఉత్సాహంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేస్తూ గాంధీ, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం అని తెలిపారు. బీజేపీ చేస్తున్న మత రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నాం ని, రాహుల్ గాంధీ చేపట్టిన న్యాయ్ భారత్ జోడో పాద యాత్ర ద్వారా రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా దేశమంతటా పాదయాత్ర చేసారు. తద్వారా బీజేపీ రాజ్యాంగ విరుద్ధ పనులకు అడ్డుకట్ట వెయ్యగలిగాం అని అన్నారు. స్వాతంత్రం కోసం కొట్లాడిన గాంధీజీని, రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ రాజ్యాంగ విలువలు కాపాడుతాం అని ప్రతిజ్ఞ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ నాయకు లు కొండేటి కొమురరెడ్డి, 16వ డివిజన్ అధ్యక్షులు దూపకి సంతోష్ , మరియు డివిజన్ నాయకులు 15,16,17వ కంటెస్టెడ్ కార్పొరేటర్లు, మాజీ సర్పం చ్ లు, మాజీ ఎంపీటీసీలు, డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజీవ్ యువ వికాస్ సభ్యులు, డివిజన్ మరియు గ్రామ యూత్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ సోషల్ మీడియా గ్రామ మరియు డివిజన్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

**- మరిపెడ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్**

**- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ**



మరిపెడ,ఏప్రిల్11 (ప్రజాజ్యోతి): మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 8వ వార్డు కూన్య తండా లో పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదల కోసం పథకాలు అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,అందువలనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేస్తూ,అందులో భాగంగా రైతులకు రైతు రుణమాఫీ,రైతు భరోసా,రైతు బీమా, పంటల బీమా పథకాలను, రైతన్నలు అందుకుంటున్నారని. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ వెంకన్న,కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఉన్నారు..

# ఉత్తరాషాడ నక్షత్రం న అయ్యప్పకు జన్మదిన వేడుకలో దివ్య పడిపూజ

**నర్సంపేట,ఏప్రిల్11,ప్రజాజ్యోతి**

నర్సంపేట పట్టణం యందు శుక్రవారం రోజున శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరకొండ మాధవ శంకర్ గుప్త ఆధ్వర్యంలో ఏప్రిల్ మాసంలో ఉత్తరాషాడ నక్షత్రం పురస్కరించుకొని అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి ఘనంగా అభిషేకం చేయగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు నర్సంపేట డివిజన్ పలు గ్రామాల నుండి ఆంజనేయస్వామి భక్తులు 258 మంది స్వాములు హనుమాన్ మాల ధరించగా మహా అన్నదానం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఆలయంలో ప్రతి మాసం యందు ఉత్తరాషాడ నక్షత్రం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప పంచలోహ విగ్రహానికి అభిషేకాలు చేస్తూ అలంకరణ ప్రియుడుగా నూతన వస్త్రాలతో పుష్పాభిషేకం శరణు ఘోషతో పడిమెట్లపై జ్యోతులు వెలిగిస్తూ మూడవ ఉత్తరాషాడ నక్షత్ర జన్మ దిన వేడుకలు దివ్య పడిపూజ మహోత్సవం లో సమస్త లోక సుఖినోభవంతు ప్రతి గ్రామం నందు రైతు నిత్యం అన్నదాతగా లోక సృష్టికర్త గా ఉండాలని పాడిపంటలు పశు గోదా ఆరోగ్యం తో ఉంటూ సనాతన ధర్మాన్ని పాటిస్తూ హిందూ మత ప్రజలు అందరూ ధర్మరక్షణలో ఏకం కావాలని కోరుతూ ఈరోజు హనుమాన్ మాల ధరించిన ప్రతి భక్తులకు మాల విశిష్టత వివరిస్తూ 41 రోజుల మండల దీక్ష 21 రోజుల అర్ధ మండలం 11 రోజుల ఏకదశ దీక్ష మాలయ ందు క్రమశిక్షణ ధర్మ సూచనలు వివరిస్తూ అన్నపూర్ణ సదా పూర్ణే శంకర ప్రాణ వల్లభే శ్లోకంతో మహా అన్నదానం ప్రారంభి ంచారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు శింగిరకొండ మాధవ శంకర్ గుప్తా శింగిరికొండ చింతల కమలా కర్ రెడ్డి దొడ్డ రవీందర్ శ్రీరామ్ ఈశ్వరయ్య ఇరుకుల్ల వీరలింగం శ్రీరాముల శంకరయ్య భూపతి లక్ష్మీ నారాయణ మదనపెల్లి సత్యనారా యణ శింగిరి కొండ రవీందర్ తోట బాల భాస్కర్ గుప్తా బండారుపల్లి చెంచారావు శ్రీరా ం కిరణ్ దొడ్డ వేణు మల్యాల రాజు ఆలయ అర్చకులు గురుస్వాములు గుమస్తా దేశి రాము హనుమాన్ మాల భక్త పాల్గొన్నారు.



# గణపురంలో ఘనంగా పోషణ పక్షం కార్యక్రమాలు

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 11**



గణపురం మండల కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఒకటి, ఐదు, నాలుగు అంగన్వాడి కేంద్రాల టీచర్లు దేవకమ్మ ఎన్ వి రమణ విజయలక్ష్మిల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు తల్లులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. పోషణ పక్షాలపై వివరించారు. గర్భిణీలు ,తల్లులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# వడగళ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు**

**నర్సంపేట, ఏప్రిల్ 11,ప్రజాజ్యోతి**



నర్సంపేట సబ్ డివిజన్లో కురిసిన వడగళ్ల వర్షానికి పంట నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి అని తెలంగాన రైతు సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాన రైతు సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతు రెండు రోజుల క్రితం నర్సంపేట సబ్ డివిజన్ లో కురిసిన వడగళ్ల వర్షానికి 100లాది ఎకరాల్లో చేతికి వచ్చిన వరి, మొక్కజొన్న, పంటలు దెబ్బతిన్నాయని, పొట్టదశలో ఉన్న వరి పంట పూర్తిగా దెబ్బ తిన్నదని, వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు ఆర్థికంగా నష్టపోయారని, వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను, వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో సర్వే జరిపించి పంట దెబ్బతిన్న ప్రతి ఎకరాకు రూ50000/నష్టపరిహారం అందించాలని ఏవో, మెమొరాండం అందించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాన రైతు సంఘం వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కోరబోయిన కుమారస్వామీ, నాయకులు జినుకల చంద్రమౌళి, లక్క రాజు నర్శిమరాములు, కార్తీక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి

**- గణపురం ఎస్సై రేఖ అశోక్**



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 11**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ లోఈ నెల 26 తేదీన జరిగే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ కరే ఆధ్వర్యంలో జరిగే మెగా జాబ్ మేళాను గణపురం మండలో లోని నిరుద్యోగ యువతి యువకులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చే సు కోవాలని ఎస్సై అన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం గణపురం మండలంలోని గాంధీనగర్ మైలారం గ్రామాలలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ యొక్క జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతూ జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతి యువకులు ఈ నెల 15 లోపు గూగుల్ ఫామ్ క్యూఆర్ కోడ్ ద్వారా పేరు నమోదు చేసు కోవాలని అవగాహన కల్పించారు. ఈ జాబ్ మేళాకు 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగి ఉండి చదువుకున్న చదువులేని నిరుద్యోగ యువతీ యువకులు అర్హులు అని ఎస్ఐ అన్నారు. పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 11**

గణపురం మండల కేంద్రంలో బీసీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ ,ప్రొబెల్ పాఠశాల కరస్పాండెంట్ ల్యాదల్ల కృష్ణ గౌడ్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండే రవి, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు దూడపాక దుర్గయ్య, కుర్రి స్వామినాథన్ రామగిరి సంపత్ దూడపాక శ్రీను, శ్రీకాంత్, లింగన్న పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు



**రాయపర్తి. ఏప్రిల్ 11,ప్రజా జ్యోతి.**

రాయపర్తి మండలం అభివృద్ధికి కృషి చేయాలి మండల సమస్యలను పరిష్కరించాలి హైదరాబాద్‌లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. హైదరాబాద్‌లోని వారి నివాసంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని రాయపర్తి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గాభివృద్ధిపై, ప్రజల మౌలిక అవసరాలపై, గ్రామ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై ఎమ్మెల్యే కు, ఇంచార్జ్ కి తెలియజేశారు. ఎమ్మెల్యే సహానుభూతితో వారి సమస్యలు విన్నారు. పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇదే కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకులకు దిశానిర్దేశం చేస్తూ, పార్టీ బలోపేతానికి పటిష్టమైన సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. యువజన నాయకుల ఉత్సాహం, కార్యకర్తల నిబద్ధతను అభినందించారు. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి కలిసిన వారిలో రాయపర్తి మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, ఎండి రియాజ్, ఎండి ఫెరోజ్, బక్కతట్ల రాజశేఖర్, మచ్చ సచిన్,ఉన్నారు.

# నూతన వధూవరుల ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 11**

గణపురం మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన గంధం రేణుక విజేందర్ ల కుమార్తె శ్రీజ, ప్రశాంత్ ల వివాహ వేడుకలకు శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ పొలసాని లక్ష్మీనరసింగ రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు వైనాల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్య, శివరాత్రి గణేష్, మాజీ సర్పంచ్ ఓధాకర్, కాళ్ల రంగయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్ క్లియరిన్స్‌పై శిక్షణ కార్యక్రమం

**మరిపెడ,ఏప్రిల్11(ప్రజాజ్యోతి)**



జిల్లా ఎస్ ఈ.జె నరేశ్,డిఈ మధుసూథన్,డిఈ టెక్నీకల్ పెద్ద రాజం ఏడిఈ/అజయ్ వారి అధ్వర్యంలో ఆ కార్యక్రమం నిర్వ హించనైనది. మరిపెడ పట్టణం లో ని బాలుర గురుకులం లో నిర్వహించారు. ఏల్ సి లు అన్లైన్ ద్వార అప్ లో ఎలా ఏల్ సి తీసుకోవాలో రీటన్ఎలా చేయలోవి వరించడం జరిగింది. యొక్క ఉద్దేశ్యం ఏమనగా వీధ్యుత్ అంతరాయలు మరియు ప్రమాదాలు నివారించడానికిఉపయోగ పడుతుందని వివరించడం జరింగి ంది. ఇటీ కార్యాక్రమానికి మరిపెడ సబ్ డివిజన్ సిబ్బంది హాజరయ్యారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**గణపురంఏప్రిల్ , 11(ప్రజాజ్యోతి):**
గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం వద్ద అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రాజేందర్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జ్యోతిరావు పూలే ఫోటో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రాజేందర్ మాటా ్లడుతూ సుప్రసిద్ధ భారతీయ సామాజిక కార్యకర్త ఆలోచనపరుడు కుల వ్యతిరేక సంఘసంస్కర్త అని అన్నారు. అంటరానితనం నిర్మూలన కోసం మహిళలు అన గారిన కులాల ప్రజలలో విద్య వ్యాప్తికి కృషిని కొనసాగించారని వారి సేవలను గుర్తు చేశారు.గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ,నాయకులు దూడపాక శ్రీనివాస్, ప్రశా ంత ్,రాజు,రజనీకాంత్,సంపత్,శివకుమార్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**-ఎస్ఐ రేఖ అశోక్**



**గణపురం ఏప్రిల్ , 11(ప్రజాజ్యోతి):**
మద్యం సేవించి వాహనాల నడిపితే చర్యలు తప్పవని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. అతిగా మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతూ వాహనాల తనిఖీలో పట్టుబడిన గణపురం మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన పోలు రమేష్ కు భూపాలపల్లి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ , ఎన్ రామచందర్ రావు ఐదు రోజుల జైలు శిక్ష విధించారని మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి అదే విధంగా త్రిబుల్ రైడింగ్ మైనర్లు డ్రైవింగ్ చేసినట్లయితే వారికి పై శిక్షలు వర్తిస్తాయని హెచ్చరించారు.

## బైక్ పైనుంచి పడి వ్యక్తికి తీవ్రగాయాలు.. చికిత్స పొందుతూ మృతి



**మరిపెడ ప్రిల్11(ప్రజాజ్యోతి)**
మరిపెడ మండలంలోని జనవరి 25న బక్కరూప్ల తండా వద్ద బైకు అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాల య్యాయి. ఈ సంఘటన చిల్లం చర్ల గ్రామానికి చెందిన అనంతుల విష్ణు పని నిమిత్తం మరిపెడ బంగ్లా వెళ్లి తిరిగి గ్రామానికి వస్తున్న క్రమంలో బక్కరూప్ల తండా శివారులో ప్రక్క గల్లి నుంచి వస్తున్న వ్యక్తిని తప్పించబోయి బైక్ పైన నుంచి జారిపడి తలకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మూడు నెలలుగా హాస్పిటల్లో చికిత్స తన స్వగృహంలో శుక్రవారం మృతి చెం దాడు. ఇతనికి భార్య ,ఇద్దరు కుమారులు ఉన్నారు. తనకున్న ఆస్తి అమ్మి 10 లక్షలు చికిత్స చేయించిన ఫలితం దక్కకపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పుష్కరాలను విజయవంతం చేయాలి

**-దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్**



**భూపాలపల్లి బ్యూరోఏప్రిల్ , 11(ప్రజాజ్యోతి):**
సరస్వతి పుష్కరాలను సమన్వయంతో, అన్ని శాఖల అధికారులు టీమ్ వర్క్‌తో విజయవంతంగా నిర్వహించాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అన్నారు. శుక్రవారం దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, పర్యాటక శాఖ ఎండి ప్రకాష్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే మరియు ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పుష్కరాల సందర్భంగా జరుగుతున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వివరించారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, సరస్వతి పుష్కరాల ప్రాధాన్యతను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పుష్కరాల 12 రోజుల కార్యక్రమాల షెడ్యూల్‌ను ముందుగా రూపొందించి, ప్రతి రోజు జరిగే కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిపిఓ నారాయణ రావు, ఇరిగేషన్ ఈఈ తిరుపతి రావు, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, విద్యుత్తు శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, దేవస్థానం ఈఓ మహేష్, మత్స్యశాఖ అధికారి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బేకరి ఫుడ్స్ తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

**-కుళ్ళిన కోడిగుడ్లు మరియు కాలం చెల్లిన బేకరీ ఉత్పత్తులను ఉపయోగిస్తున్నవైనం**

**-దాదాపు 6510 పాడైపోయిన కోడి గుడ్లు, సుమారు 32,550/- విలువ గల కుళ్ళిన కోడిగుడ్లను మరియు ఇతర పదార్థాలు స్వాధీనం**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):**
వరంగల్ మహా నగరంలో ఫుడ్ సేఫ్టీ విషయంలో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్ వ్యాపారస్తుల పట్ల వరంగల్ టాస్కోర్స్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. వరంగల్ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ ఎ.సి.పి మధుసూదన్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ జీ బాబులాల్ తన సిబ్బందితో వరంగల్ నగరంలోని గొర్రెకుంట సమీపంలో నడుపుతున్న కృప బేకరి ప్రొడక్ట్స్ అనే బేకరీ కంపెనీలో టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ బాబులాల్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణమూర్తి సంయుక్తంగా దాడి చేసి పాడై పోయిన, వాడకానికి సిద్ధంగా ఉన్న కోడిగుడ్లను సుమారుగా 32,550/- రూపాయల విలువ గల దాదాపు 6510 కుళ్ళిన కోడిగుడ్లను స్వాధీనం చేసుకుని కంపెనీ ఓనర్ (నిందితుడు) జడ్సన్ అబ్రహం(62) ను విచారణ నిమిత్తం ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కు అప్పగించడం జరిగింది. వ్యాపారస్తులకు పోలీస్ వారి హెచ్చరికఆహార భద్రత విషయంలో అపరిశుభ్రంగా, కాలం చెల్లిన ఆహార పదార్థాలు విక్రయించినా, నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై చర్యలు తప్పవు. ప్రముఖ బ్రాండ్‌లను మార్పు చేసి విక్రయాలు చేస్తున్న నకిలీ వస్తువులపై నిఘా ఉంచాం. గడువు ముగిసిన, పాడై పోయిన ఆహార పదార్థాలను విక్రయిస్తే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్ 2006, 2011 రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం నిబంధనలు పాటించని ఫుడ్ సేఫ్టీ శాఖ సహాయంతో వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం. ఇట్టి దాడిలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జీ బాబులాల్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణమూర్తి మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## దాహం తీర్చడానికే చలివేంద్ర ఏర్పాటు

**-సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి**




**మరిపెడ,ఏప్రిల్11(ప్రజాజ్యోతి)**
వేసవిలో బాటసారులు, ప్రయాణికుల దాహం తీర్చడానికే చలివేంద్ర ఏర్పాటు చేసినట్లు జన వికాస సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర,ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి అన్నారు. శుక్రవారం మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలోని మద్రిగూడెంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో అలువాల సాయి దీపక్ తాత భద్రయ్య జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజు ఎండల తీవ్రత అధికమవుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. గ్రామాలలో జన వికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అలువాల యాదగిరి, దుస్స బాబు,భాస్కర్, అజయ్ కుమార్,నాగు, శ్రీనివాస్,సంస్థ సహాఆర్డినేటర్ జజ్జూరి వాణి,డోనికేన ఉపేంద్ర,గ్రూప్ సభ్యులు ఉష,సమ్మక్క, ప్రమీల పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు మహాత్మ జ్యోతిబాపూలే




**మహాముత్తారం,ఏప్రిల్ 11. (ప్రజాజ్యోతి):**
అమరజీవి ఆదర్శప్రాయుడు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస రావు మాట్లాడుతూ సమాజాన్ని అభ్యుదయం వైపు నడిపించాలంటే విద్య ఆయుధంగా పనిచేస్తుందని తెలిపారు. విద్యను క్రింది కులాలకు అందించుటకు ఎనలేని కృషి చేశారని గుర్తచేశారు. అసమానతలు రూపుమాపటానికి ఉద్యమించారు. వారి స్ఫూర్తితో యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. మండల పరిషత్ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# భారతదేశం తొలి సామాజిక విప్లవజ్వాలజ్యోతిరావుపూలే

నర్సంపేట, ఏప్రిల్ , 11(ప్రజాజ్యోతి): నర్సంపేటలో స్థానిక సెంట్రల్ బ్యాంక్ ముందు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమానికిసభాధ్యక్షులు గా దళితరత్నగుంటి వీరప్రకాష్ దళిత ప్రజాసంఘాల కో కన్వీనర్ అధ్యక్షత వహించగా మాజీ కౌన్సిలర్ గుంటి కిషన్,బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాజీ జడ్పిటిసి మార్కెట్ చైర్మన్ మాజీ గద్ద వెంకటేశ్వర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ దళిత ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ జనగాం కుమార్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులుదళిత రత్నకళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ జేఏసీ కో కన్వీనర్ తడుగులవిజయ్ జేఏసీ కో కన్వీనర్మ హాత్మ జ్యోతిరావు పూలే 1999 వ జ యంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి మా ట్లాడుతూ. కుల వ్యవస్థ ప్రతిపాదిక సమాజగామానం ఉన్న సమయంలో అతి సామాన్యమైన విషయంగా ఉన్న పుడు దానివల్ల ఎదురైన కష్టనష్టాలను ఓర్చుకొని ముందుకు సాగ టం అంతా సులభం కాదు. మహాత్మ జ్యోతిరావు పూలే కోట్లాదిమంది గుండెల్లో నిలిచి ఉన్నాడు. మన సమాజానికి పునాది రాళ్లుగా నిలిచిన నిమ్మ వర్గాల ఉన్నతి కోసం పాటుపడ్డ మహా వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే. కుల వ్యవస్థకు వ్యతి రేకంగా పూలే రాసిన గులాం గిరిలోని భావాలు కొన్ని కోట్ల మందిలో ఆలోచ నలు రేకెత్తించా యి తన జీవితం మొత్తం నిమ్మ కులాలకు ఆత్మగౌరవం కోసం పోరాడిన పూలే అగ్రకుల ఆధి పత్యం వల్ల బానిసలుగా మారిన వారు బానిసత్వమే తమ జీవనమనే అమా యక భావాలలో ఉన్న వారిలో చైతన్యా




న్ని నింపిన మహనీయుడు. దేశంలో సామాజిక విప్లవ జ్వాలలను రగిలిం చిన మొదటి వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే దేశంలో మొట్టమొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే. పూలే దంప తులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న భ్యర్తి ఇవ్వాలి. పూలే దంపతులు కలలుగన్న సత్యం సమానత్వం కోసం ప్రతిని ప్రతి ఒక్కరు ప్రతిన బోనాలు అప్పుడే వారి కలలు కన్న సమాజాన్ని సాధించగలుగుతాం. జయంతి ఉత్స వాలలో పాల్గొన్న ప్రతినిధులు. దళిత ప్రజాసంఘాల కో కన్వీనర్ యాకూబ్ ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు వే ముల రవి రాజు యాదవ్ సదానందం రాజు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



మహాముత్తారం,ఏప్రిల్ 11. ప్రజాజ్యోతి

మహాత్మ జ్యోతిబాపులే 198 వ జయంతిని పురస్కరించుకొని మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పిలుపు మేరకు మండల కేంద్రములో మహాత్మ జ్యోతిబాపులే జయంతి ఉత్సవాలను బిఆర్ఎస్ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు.వేల సంవత్సరాలుగా ప్రజలను బానిసలుగా వేసి అధిపత్యం చెలాయిస్తున్న అగ్రవర్ణాల అరాచకాలను ఎదిరించి సమాజంలో అత్యధిక శాతంగా ఉన్న బలహీన వర్గాలు ఉన్నతంగా ఎదగాలని, సామాజిక, ఆర్థిక అసమానతల ఉండకుడదని, అందరు చదువుకోవా లని, జ్ఞానవంతులు కావాలని, అందరికోసం జీవితాంతం కృషి చేసిన మహనీయు డు, మహాత్మా జ్యోతిబాపూలే అని కొనియాడారు.తదనంతరం యమన్ పల్లి పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పీటీసీ మండల రాజిరెడ్డి మాజీ మండల అధ్యక్షుడు మార్కరాము గౌడ్ మండల అధికార ప్రతినిధి బోడ బాలాజీ మాజీ ఎంపీపీ మెంద వెంకటస్వామిమాజీ ఎంపీటీసీ శ్రీపతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభిరాముని ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి

-ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

-శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

గణపురంఏప్రిల్ , 11(ప్రజాజ్యోతి): పట్టాభిరాముని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని తెలంగాణ తొలి శాసనసభాపతి, శాసన మండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామస్వామి ఆలయంలో శ్రీరామనవమిని బ్రహ్మోత్సవాలను పురస్కరిం చుకొని చివరి రోజు శుక్రవారం నిర్వహిస్తున్న నాగబెల్లి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భ ంగా సిరికొండ



మాట్లాడుతూ...లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలు కోర్చిన సీతారాముల ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీని అభినందించారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, రత్నం రవి, డాక్టర్ జన్నయ్య, కట్ల శంకరయ్య, బత్తిని శంకర్, తంగెళ్లపెల్లి వెంకట్, పులిగిల్ల సమ్మయ్య, పాశికంటి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆరెస్ పార్టీని విడి వేరే పార్టీలో చేరిన వారిని చిత్తుచిత్తుగా ఓడించండి..!

-విద్యార్థి నాయకులకు దిశనిర్దేశం చేసిన బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సంగెం,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అవకాశాలు కల్పిస్తానని బీఆరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ అన్నారు..శుక్రవారం రోజున బీఆరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని తెలంగాణా భవన్ లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో యువజన నాయకులు యార బాలకృష్ణ జున్న రాజు యాదవ్ బొమ్మాల శంకర్,మర్యాదపూర్వకంగా కలిసారు.కేటీఆర్ మాట్లా డుతూ..కేసులకు వెనక్కి తగ్గకుండా కాంగ్రెస్..బిజెపి ప్రభుత్వాల మీద పోరాటం చేయాలని..ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వాల చిత్తశుద్దిని ఎండగట్టాలని..బీఆరెస్ పార్టీలో అనేక పదవులు అనుభవించి పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ లోకి వెళ్లిన వారిని స్థానిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.వరంగల్ లో 27వ తారీఖు రోజున జరిగే బీఆరెస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయడంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు..సభ విజయవంతం చేయడంలో వాలంటీర్స్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ఇక నుండి ఏ సమస్య వచ్చిన నేరుగా తనను కలవాలని తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం



కొడకండ్ల /జనగామ, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి): ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మొండ్రాయి సెక్టార్ పరిధిలో నీలిబండ తండా అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానికంగా దొరికే ఆహార పదార్థాలతో ఆరోగ్యకరమైన వంటలు, ఎరువులు వాడకుండా పెరటి తోటల పెంపకం, గురించి తెలియజేస్తూ చిరుధాన్యా లతో వంటలు చేసుకునే విధానాన్ని చేసి ప్రద ర్శించారు. సూపర్వైజర్ ఝాన్సీ రాణి, ఏడబ్ల్యూటి సత్తమ్మ, పద్మ, పాఠశాల ఉపాధ్యాయులు హెచ్ ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, హేమాని, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి బిజెపి పాటుపడుతుంది

-గావ్ చలో బస్తీ చలో

ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి): దేశాభివృద్ధికి బిజెపి పాటుపడుతుందని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. శు క్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో గావ్ ఛలో – బస్తీ ఛలో అభియన్ లో భాగంగా నల్లగుంట గ్రామంలోని 109, 110 పోలింగ్ బూతులలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిలుగా ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భూక్య జవహర్ లాల్ హాజరయ్యారు. మొదటగా 109, 110 బూతులలో ఉన్న రామాల యం,కృష్ణాలయంలను దర్శించుకొని గుడి ప్రాంగణం లో ఉన్న పిచ్చి మొక్కలను తీసేసి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు.కేంద్రం ప్రభుత్వం పథకాల లబ్ధిదారులతో మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని,రేషన్ బియ్యం ఇస్తున్నదానిలో సైతం కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోలు ఇస్తుంటే కేవలం ఒక కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. గ్రామ పంచాయతీకి వచ్చే నిధులలో కూడా ఆర్థిక సంఘం నిధులున్నాయని, ఉపాధి హామీ పథకంకు సంబంధించిన డబ్బులు కూడా కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని,ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద ప్రతి పల్లెటూరుకు కూడా వచ్చే రోడ్లు కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని,ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు కూడా మంజూరు చేస్తున్నదని అన్నారు. రైతులకు వచ్చే పిఎం సమ్మాన్ కింద ఏడాదికి రూ. 6 వేల రూపాయలు ఇస్తూ కూడా ఎరువులపై కూడా సబ్సిడీ ఇస్తుందని అన్నారు. ఆయుష్మాన్ భారత్ కింద ఎంతో మందికి ఆరోగ్య సేవలు అందిస్తున్నదని అన్నారు. బిజెపి పార్టీ కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టే పార్టీ కాదని దేశం కోసం ధర్మం కోసం పనిచేసే పార్టీ అని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కల ఏదైతే ఉన్నదో ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా నిలుపాలనే ధ్యేయంతో ముందుకు పోతున్నారని అన్నారు.ఏ కులమైనా,ఏ మతమైనా ప్రజల అందరిని ఒకే కోణంతో చూస్తూ భారతదేశాన్ని అగ్రగామిగా నిలపాలన్నదే తన లక్ష్యమని అన్నారు. తర్వాత ఏర్పాటు చేసిన బూత్ కమిటీ మీటింగ్ లో వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపుమేరకు ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థం అయ్యేలా వివరించాలని,అదేవిధంగా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహాముత్తారం,ఏప్రిల్ 11. ప్రజాజ్యోతి

రెండవ శనివారంలో భాగంగా మహాముత్తారం ఉపకేంద్రం మరియు బోర్లగూడెం ఉప కేంద్రంలో మరమ్మత్తు పనుల దృష్ట్యా ఈరోజు ఉదయం 9:00 గంటల నుండి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

## సామాజిక ఉద్యమాల దిక్సూచి మహాత్మా జ్యోతిరావు ఫూలే

**-డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు మాళోత్ శాంతి కుమార్**

**-ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు**



**గార్ల,ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి)**

గార్ల మండల కేంద్రంలో డిఎస్ఎఫ్ఐ ఆఫీసులో ఘనంగా జ్యోతిరావు పూలే 198వ ఉత్సవాలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ...మహాత్మా ఫూలే భారతదేశ సామాజిక చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన, అసాధారణమైన వ్యక్తి. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లా,కట్గన్ గ్రామంలో జన్మించిన మహాత్మా ఫూలే భారత సామాజిక సంస్కరణల రంగంలో ఒక అసమాన వ్యక్తిగా నిలిచాడని,తన జీవితాన్ని అణగారిన వర్గాల ఉన్నతి, సామాజిక న్యాయం, స్త్రీ విద్య కోసం అంకితం చేశాడని డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు మరో శాంతి కుమార్ అన్నారు. కులవ్యవస్థను ఒక అమానవీయ ఆచారంగా పరిగణించి, దీన్ని అమెరికాలోని బానిసత్వంతో పోల్చి, సమాజంలోని అతి పెద్ద దురాచారమని తీవ్రంగా నిరసించాడు. కుల వ్యవస్థ ఒక దోపిడీ సాధనమని తన గులాంగిరి పుస్తకం ద్వారా వివరించాడు. కుల వివక్షతకు వ్యతిరేకంగా 1868లో ఫూలే తన ఇంటి ఆవరణలోనే ఒక బావిని తవ్వి, ఎలాంటి వివక్ష లేకుండా దాని నుంచి నీరు తీసుకొనే అవకాశాన్ని కల్పించి,అంటరానితనాన్ని ధిక్కరించాడు. ఫూలే 1840లో సావిత్రిబాయిని వివాహం చేసుకుని, ఆమెను చదివించి, విద్యావంతురాలిగా తీర్చిదిద్దడం ద్వారా స్త్రీ సాధికారతకు మొదటి అడుగు వేశాడు. విద్య లేని సమాజం అజ్ఞానంలో మునిగి ఉంటుందని దృఢంగా విశ్వసించిన ఫూలే, తన సహచరితో కలిసి దాదాపు 18 పాఠశాలలు స్థాపించి, సమాజంలో విద్యా విప్లవాన్ని తీసుకొచ్చారు. మహాత్మా ఫూలే కేవలం విద్య, కుల వివక్షత వరకే పరిమితం కాలేదు. ఆర్థిక సమానత్వం కూడా కావాలని, తన పోరాటాన్ని కొనసాగించాడు. రైతుల హక్కుల కోసం కూడా పోరాడాడు, షేతకర్యాచా ఆసూడ్ లో వారి దోపిడీని విమర్శించాడు. ఫూలే రచనలలో తృతీయ రత్న (1855),గులాంగిరి (1873), మరియు సార్వజనిక సత్య ధర్మ పుస్తక్ 1891వంటివి సమాజంలో లోతైన చర్చను రేకెత్తించాయి. 1890లో తన చివరి రోజుల వం-కు, ఫూలే సమాజ సేవలో నిమగ్నమై ఉన్నాడు. అతని వారసత్వం డా. బి.ఆర్. అంబేద్కర్ వంటి ఉద్ధారకులను ప్రేరేపించిందంటే ఫూలే జ్ఞానం, సామాజిక చైతన్యం, సమానత్వపు కాంక్ష ఎంతటి గొప్పదో కదా నేటికి సమాజంలో కుల వివక్ష అనేక రూపాల్లో విస్తరించి తన ప్రాబల్యాన్ని చాటుతుంది. ఈ కార్యక్రమంలో డిఎస ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మాలోత్ శాంతి కుమార్, సేవలాల్ సేన జిల్లా నాయకులు కిషన్ నాయక్,లక్ష్మణ్ నాయక్, డిఎస్ఎఫ్ఐ సంఘం నాయకులు వెంకన్న, యుగంధర్,నరేష్,సందీప్, నరసింహ,ఉదయ్,రాజేష్ సురేష్ పాల్గొన్నారు.

## పెద్దాపూర్ నూతన పశుసంపద సహాయకులుగా కె వినయ్



**ఆత్మకూరు, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)**

మండలం లోని పెద్దాపూర్ పశువైద్య ఉపకేంద్రంనకు పశు సంపద సహాయకులుగా కే వినయ్ నియమితులయ్యారు. పశుసంవర్ధక శాఖలో ఇటీవల జరిగిన పదోన్నతుల్లో భాగంగా కె. వినయ్ నియమితులయ్యారు. వీరిని ఆత్మకూరు మండల పశువైద్యులు డాక్టర్ ధర్మా నాయక్ విధులలో చేర్చుకున్నారు. విధి నిర్వహణలో తన పరిధిలోని గ్రామాలలో పశు సంపద అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా వినయ్ తెలిపారు.

# బిజెపి కుట్రలను తిప్పికొడదాం...రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



**వెంకటాపురం,ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉప్పేడు వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలోని వెంగళరావు పేట గ్రామంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ),కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పిలుపు మేరకు జై బాపు,జై భీం,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గాంధీ,అంబేద్కర్,భారత రాజ్యాంగం ఫ్లెక్సీ ఫోటోలను ప్రదర్శిస్తూ భారత రాజ్యాంగం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని తెలిపారు. మహాత్మా గాంధీ,అంబేద్కర్ ఆలోచన విధానాలను అనుసరించి సమ సమాజ నిర్మాణం కోసం పాటువడాలని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి,ప్రతి గడపకు వెళ్లి రాజ్యాంగానికి జరగబోయే ప్రమాదాన్ని ప్రజలకు తెలియపరుస్తామని అన్నారు .రాజ్యాంగం, అణగారిన వర్గాలపై బిజెపి,ఆర్ఎస్ఎస్ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి, భారత రాజ్యాంగ నిర్మాతను అవమాన కరంగా మాటాడడాన్ని తీవ్రం గా ఖండిస్తున్నామని అన్నారు. చిత్తశుద్ధితో,అంకితభావంతో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగంపై పరోక్ష దాడి చేస్తూ మైనారిటీ వర్గాలైన ముస్లిం,క్రిస్టియన్లను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ చేసిన జోడో యాత్రను ఆదర్శంగా తీసుకొని గ్రామ గ్రామాన పాదయాత్రలు, ర్యాలీలు నిర్వహిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,కాల్వ సుందర్రావు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాధనపల్లి శ్రీను, నాయకులు శ్రీరాముల రమేష్,కుక్క శ్రీను,మంచాల భూషణం ,ఐలయ్య ,వెంగళరావు పేట మహిళా కార్యకర్తలు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన వాజేడు మండ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**-మండల అభివృద్ధి కొరకు పలు సమస్యలపై వినతి పత్రం అందజేత**



**వాజేడు, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ములుగు జిల్లా వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అభివృద్ధికి సహకరించాలంటూ పలు సమస్యలపై శుక్రవారం వినతి పత్రాలను అందజేశారు. వాజేడు మండలకేంద్రంలో ఉన్నటువంటి జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉందని దానిని వెంటనే కూల్చివేసి దాని స్థానంలో కొత్త భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలను వాజేడు నుండి ములుగు వెంకటాపూర్ మండలానికి తరలించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని, ఆ కళాశాల తరలింపును నిలుపుదల చేసి ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ఈ ప్రాంతంలోనే కొనసాగించాలని వినతి పత్రం అందజేశారు. అలాగే వాజేడు మండల కేంద్రంలో ఉన్నటువంటి మండల పరిషత్ కార్యాలయాన్ని స్వార్థ బుద్ధితో ఇక్కడి ప్రభుత్వ అధికారులు వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండల పరిషత్ కార్యాల యాన్ని మండల కేంద్రంలోనే నిర్మించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరుతూ వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ తరపున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాకర్లపూడి కళ్యాణ్, వాజేడు సొసైటీ ఉపాధ్యక్షుడు జగన్నాథరాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు పోలూరి వేణు, గొడుగులూరి మోహన్ రావు, తల్లడి నానబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందీ..!

**-పల్లర్గుడా వీఆరెన్ తండా గ్రామాలలో "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు**

**సంగెం,ఏప్రిల్11(ప్రజాజ్యోతి):**

జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడి సత్యం అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి సమసమాజ నిర్మాణం కోసం పాటుపడాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాసరెడ్డి మండల ఇంచార్జ్ మసాని యాకూబ్ అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పల్లార్గూడా వీఆరెన్ తండా పోచమ్మ తండా గ్రామాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి గ్రామానికి,ప్రతి వీధికి,ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తున్నామన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమాన పరచడాన్నీ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్లమెంటులో నిరసన తెలిపారని అన్నారు. దేశవ్యాప్తంగా ఏఐసిసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరును ప్రజల ముందుకే తీసుకెళ్ళే ప్రయత్నం చేసిందన్నారు. రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా,మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ జోడోయాత్రను స్ఫూర్తిగా తీసుకొని గ్రామ గ్రామాన పాదయాత్ర ర్యాలీలు నిర్వహిస్తున్నామ న్నారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ మడత కేశవులు,మాజీ ఎంపీపీ బొమ్మల కట్టయ్య, ఊకల్ సొసైటీ చైర్మన్ బొమ్మల రమేష్,ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ నరసింహ నాయక్,సమన్వయ కమిటీ సభ్యులు ఇండ్ల రవికుమార్,కాగితాల జగన్నాచారి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి పాషా,సోషల్ మీడియా మండల కన్వీనర్ అవినాష్ నాయక్,మండల మహిళా అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్య,చింతలపల్లి మాజీ ఉప సర్పంచ్ బండి రాధిక,గీత ధర్మారెడ్డి స్వామి శీను తిరుపతి సారంగపాణి వీరస్వామి మండల నాయకులు వివిధ గ్రామాల నాయకులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వధించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి ,ఏప్రిల్ 11 ,ప్రజా జ్యోతి**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామనికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు దొమ్మటి వెంకటేష్ సోదరి శ్వేత వినయ్ కుమార్ల వివాహానికి శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు ఎలమంచి శ్రీనివాసరెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రంగారెడ్డి, నాగపురి సంతోష్ గౌడ్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిగామ్ చలో బస్తీచలో అభియాన్ కార్యక్రమం



**వెంకటాపురం,ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం బిజెపి కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా రోజువారీగా గ్రామాలను సందర్శిస్తూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకుపోయే ఉద్దేశంతో అలాగే గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు వక్ఫ్ సవరణ బిల్లువల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు తెలియజేసేందుకు గామ్ చలో,బస్తీచలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని నూగూరు,బర్లగూడెం,వెంకటాపురం,పలు గ్రామాలలో పర్యటించి స్థానిక ప్రజలను అక్కడి స్థితిగతులను తెలుసుకోవడం జరిగిందని అన్నారు. నాయకులు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ఉభయ సభల్లో వక్స్ బిల్లు సవరణకు ఆమోదం లభించిందని వక్స్ సవరణ ద్వారా ముస్లింలకు ఎటువంటి నష్టం లేదని,దాని ద్వారా జరిగే మేలు అలాగే భవిష్యత్తులో జరగబోయే ప్రయోజనాలు గురించి తెలియజేసేందుకు ఈ కార్యక్రమం చేస్తున్నామని అన్నారు.మండలంలో ప్రతి గ్రామాన్ని బిజెపి కార్యకర్తలు సందర్శించి ఈ బిల్లు సవరణ ద్వారా జరిగే ఉపయోగాలు అలాగే ప్రభుత్వ పథకాలు గడపగడపకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ అట్లూరి రఘురాం,సీనియర్ నాయకులు సంక హేమ సుందర్,మండల ప్రధాన కార్యదర్శి సాధనపల్లి విజయ్ కుమార్,మండల ఉపాధ్యక్షులు చిత్తం ఈశ్వరరావు,మహిళా మోర్చా అధ్యక్షులు అంకాల దుర్గ,బీజేవైఎం నోముల శ్రీ కిషన్,మండల నాయకులు రా మల్ల రాజు,కుంజ నరేంద్ర తదితరులుపాల్గొన్నారు.

## ఈదయ్యా ఎలా ఉన్నావ్... బాగున్నావా!



**కోడకండ్ల రూరల్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** ఈదయ్యా ఎలా ఉన్నావ్... బాగున్నావా? వారం రోజులు గా మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి ప్రారంభోత్సవంలో కనబడకపోయే సరికి తోటి డైరెక్టర్లకు అడిగాను.తలలో రక్తం గడ్డ కట్టడడం తో శస్త్ర చికిత్స నిమిత్తం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారని చెప్పారు.మీలాంటి మంచి మనిషికి ఇలా అవ్వడం నాకు చాలా బాధేసింది అందుకే విషయం తెలుసుకొని మి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని అలాగే పరామర్శించడానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ తో నాతో పాటు మన వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు అందరు కలిసి వచ్చారని కోడకండ్ల వ్యవసాయ కమిటీ చైర్మన్ నల్ల అండాలు తోటి డైరెక్టర్ ఈ దయ్యా తో ఆప్యాయంగా పలకరించిన మాటలివి. ఈ సందర్భంగా సురేష్ నాయక్,అండాలు మాట్లాడుతూ... చిన్న వయస్సులో తలలో రక్తం గడ్డ కట్టడం ఇప్పుడే దేవుడు నీకు ఇన్ని కష్టాలు పెట్టడం మా మనస్సుకు బాధ కలిచి వేసిందని అన్నారు. ఈదయ్యకు కాంగ్రెస్ పార్టీ ఏళ్ల వేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కొంత మేర డబ్బులు వస్తాయని సూచించారు.ఎలాంటి అవసరం వచ్చిన సరే మాకు సమాచారం ఇస్తే ఏ క్షణంలో నన్నై ఆదుకోవడానికి సిద్ధంగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్, రాజేష్ నాయక్, గిరగాని క్రాంతికుమార్, నాగరాజు, బత్తుల వెంకన్న, సురేందర్ నాయక్ ,వసురం రవీందర్, ధర్మరపు బిక్షపతి ,అందె య్యాకయ్య ,జంపాల శ్రీను ,గుండెబోయిన ఉప్పలయ్య, విర్యా నాయక్ ,హుస్సేనపాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే విద్యావ్యవస్థను పటిష్టం

- పేద విద్యార్థులకు చేయూతనివ్వాలి
- పూర్వ విద్యార్థులు పాఠశాలలకు అభివృద్ధికి ముందుకురావాలి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్
- వియ్ ఆర్ విత్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు,వాటర్ బాటిల్స్ పంపిణి



**మరిపెడ,ఏప్రిల్ , 11(ప్రజాజ్యోతి):** గత పదేళ్ళ విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మించి పేదల విద్యకు పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని సీతారంపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వియ్ ఆర్ విత్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొమ్మిదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు, వాటర్ బాటిల్స్ ను అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని, ప్రభుత్వ బడుల్లో చదివి ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులు పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని కోరారు. పాఠశాలలో టాయిలెట్స్ సరిపోవటం లేదని తెలిసిందని వచ్చే బడి బాట కార్యక్రమం వరకు వాటిని నిర్మిస్తామన్నారు. ఈ సందర్బంగా స్వచ్ఛంద సంస్థ వారు స్పందించి బాలుర టాయిలెట్స్ నిర్మాణంలో తాము సహరిస్తామనటంతో వారిని అభినందించారు. పాఠశాలకు నూతన పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్,అఫ్జల్, రాజేశ్, కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పేదబోయిన ఐలయ్య, జర్పుల విజయ్, వియ్ ఆర్ విత్ యూ ఫౌండేషన్ నిర్వాహకులు, సీతారాంపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు లింగాల మహేష్, సందీప్, తదితరులు పాల్గొన్నరు. 54

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ సిరికొండ



**టేకుమట్ల ఏప్రిల్ , 11 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు ఓనపాకల శ్రావణ్ కుమార్ కుమార్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందినారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ శాసనమండలి ప్రతి పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి. వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించినారు. శ్రావణ్ మృతి బిఆర్ఎస్ పార్టీకి ఎంతో తీరని లోటు అని ఒక నిబద్ధత కలిగిన కార్యకర్త సైనికున్నికోల్పోవడం చాలా బాధాకరమన్నారు. నేను మండలానికి ఎపుడు వచ్చిన పల్లె నిద్రలు పార్టీ కార్యక్రమాలకు నాతో ఉండేవాడని కెసిఆర్,కేటీఆర్, మదన్న అంటే నాకు ప్రాణం అని ఎన్నోసార్లు అనేవాడని బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలల్లో ఎంతో చురుకుగా పనిచేస్తూ నాతో ముచ్చట్లు చెప్పేవారని తన పాత జ్ఞాపకాలు గుర్తు చేశారు. అలాగే తన వంతు శ్రావణ్ కుటుంబాన్ని ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. అలాగే ఆశిరెడ్డిపల్లిలోని మారం లింగారెడ్డి కుటుంబాన్ని, అంకుషాపూర్ గ్రామంలో కాటం రాజయ్య కుటుంబాలనుపరామర్శించారు. వారి వెంట కార్మిక శాఖ మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పోతవైన ఐలయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేష్, ఆకోజు వరదాచారి, బొడ్డు సదానందం,తోట సాగర్,కట్ల శ్రీనివాస్, నిమ్మల స్వామి, జక్కుల కిరణ్,పాల శంకర్,రజనీకాంత్. లింగంపల్లి ప్రభాకర్, చరణ్,నారాయణరెడ్డి. ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**బయ్యారం ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా , బయ్యారం మండలం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాల వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలే చేసిన పోరాటాలు పాఠశాలల స్థాపన ద్వారా విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు పూలే దూరదృష్టి సామాజిక సేవా దృక్పథం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుందని ఏదైనా మార్పు మనలో వచ్చాకే సమాజంలో మార్పు వస్తుందని విశ్వసించిన వ్యక్తి జ్యోతిరావు పూలే అందుకే ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారని మహిళలకు విద్య ఎంతో అవసరమని భావించి తన భార్యకు విద్యావంతురాలను చేసి ఆమె ద్వారా మహిళల విద్యాభివృద్ధి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ మండల నాయకులు గుగులోత్ రామారావు టిఎస్ టిటిఎఫ్ జిల్లా ప్రెసిడెంట్ మాలోత్ బద్రు నాయక్ , టి జి టి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు అజ్మీర రూప్ల నాయక్ , , ఏటీఎఫ్ నాయకులు కె లక్ష్మీనారాయణ టి ఎస్ సి పి ఎస్ ఈ యు మండల అధ్యక్షులు రవీందర్ నాయక్ , వర్కింగ్ ప్రెసిడెంట్ బిచ్చ నాయక్ , మంగీలాల్ నాయక్ , మూడు బాలాజీ నాయక్, లింగ్య నాయక్ ,సక్రు , రాంబాబు నాయక్, ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## సంగెం మండలంలో ఘనంగా "జ్యోతిరావు పూలే"జయంతి వేడుకలు..!

-అన్నివర్గాలకు సమానత్వం ఉండాలన్నదే పూలే అభిమతం..

-పూలే మండల కార్యదర్శి కోడూరి వెంకట్ గౌడ్



**సంగెం,ఏప్రిల్11(ప్రజాజ్యోతి):** సామాజిక సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే దేశానికి మార్గదర్శనం చేసిన మహనీయుడని పూలే మండల కార్యదర్శి కోడూరి వెంకట్ గౌడ్ అన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండల కార్యదర్శి వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి పలువురు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్లు గుండేటి బాబు,గుండేటి ఎల్లయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టుపల్లి ఏలీయా,నాయకులు ఏ.పి.ఆర్.శరత్,సదయ్య ,వీరస్వామి, మోహన్,చందు,సునీల్, వినోద్,సాంబయ్య,రామకృష్ణ,బాబు,కృష్ణమూర్తి ఉన్నారు.

## టీఎస్ఆర్డిఏ రాష్ట్ర అధ్యక్షుడిగా డా. శ్రీనాథ్

**-తెలంగాణ సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్**

**(టి ఎస్ ఆర్ డి ఏ) నూతన కార్యవర్గం ఏర్పాటు**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):**
హైదరాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో తెలంగాణ రాష్ట్రంలోని సీనియర్ రెసిడెంట్ డాక్టర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టి ఎస్ ఆర్ డి ఏ) అధ్యక్షుడు కార్తీక్ నాగుల పదవీకాలం ముగియడంతో వారి ఆధ్వర్యంలో ఇటీవల కొత్తగా నియమితులైన సీనియర్ రెసిడెంట్లతో కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా డా. శ్రీనాథ్ (జీఎంసీ భూపాలపల్లి) మరియు కార్యవర్గంలో జనరల్ సెక్రటరీగా డా. కరిష్మ (గాంధీ మెడికల్ కాలేజ్), ఉపాధ్యక్షులుగా డా. అఖిల్ (గాంధీ మెడికల్ కాలేజ్), డా. మోతే ప్రణయ్ (రిమ్స్, ఆదిలాబాద్), డా. అరుణ్ కుమార్ (జిఎంసీ ఖమ్మం), డా. పవన్ కల్యాణ్ (జిఎంసీ నిజామాబాద్), అధికార ప్రతినిధిగా డా. కౌశిక్ (జిఎంసీ మహబూబ్‌నగర్) నియమితులయ్యారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి టి ఎస్ ఆర్ డి ఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ సీనియర్ రెసిడెంట్ల సమస్యలను ప్రభుత్వాధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని, అవసరమైతే కార్యాచరణ చేపడతామని వారు హామీ ఇచ్చారు.

## నాంచారమ్మ జాతరకు సహకరించండి

**-అదనపు కలెక్టర్ ను కలిసిన ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు**




**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):**
ప్రతి ఏడాది వైభవంగా నిర్వహించే ఎరుకల నాంచారమ్మ జాతరకు వచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకుని సహకరించాలని ఎరుకల నాంచారమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు కోరారు. ఈ మేరకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు ను కలువగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లోకిని రాజు మాట్లాడుతూ..కాకతీయుల పాలన కాలంలో రామప్ప దేవాలయంతో పాటు నిర్మించబడిన పంచకూట ఆలయాన్ని ఎరుకల నాంచారమ్మ దేవాలయంగా పిలుచుకుంటారని అన్నారు. 2017 సంవత్సరం నుండి ఐదు రాష్ట్రాల ఎరుకల కులస్తులను ఏకం చేసి ఇక్కడ జాతర నిర్వహిస్తున్నామని,గతంలో చుట్టుపక్కల వారు మాత్రమే దర్శించుకునే ఆలయాన్ని ప్రజా ప్రతినిధులు,అధికారుల సహకారంతో భక్తులు ఎక్కువ సంఖ్యలో సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈసా జాతరకు వచ్చే భక్తులకు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయాన్ని పునర్నిర్మాణం పేరుతో విప్పి కుప్పపెట్టారని ప్రభుత్వం స్పందించి ఎరుకల నాంచారమ్మ ఆలయానికి పూర్వవైభవం తీసుకు వచ్చేలా పునర్మించాలని కోరారు. ఆయన వెంటములుగు జిల్లా ఉత్సవ కమిటీ డైరెక్టర్లు కేతిరి బిక్షపతి,పల్లకొండ భాస్కర్, మేడ బంగారయ్య,పాలకుర్తి సురేష్,దేవర్ల పరమేష్,కేతిరి అశోక్,పాలకుర్తి ప్రమీల, కురాకుల సరోజన, భూపాలపల్లి జిల్లా ఉత్సవ కమిటీ డైరెక్టర్లు కేతిరి సుభాష్,అంగిడి ప్రశాంత్, దేవరకొండ లక్ష్మణ్,సుల్తాన్ సుధాకర్,దుగ్యాల రామ్, సుల్తాన్ రవి,హన్మకొండ జిల్లా ఉత్సవ కమిటీ డైరెక్టర్లు మానుపాటి రమేష్, సురేందర్,గణేష్ వరంగల్ జిల్లా ఉత్సవ కమిటీ డైరెక్టర్లు ఓని సదానందం, దుగ్యాల రామ్ తదితరులు ఉన్నారు.

# వరంగల్ పాలిటెక్నిక్ నూతన భవనానికి భూమి పూజ..!

**-28 కోట్ల నిధులతో భూమి పూజ చేసిన ఎమ్మెల్యే,ఎంపీలు**





**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 28 కోట్ల నిధులతో వరంగల్ పాలిటెక్నిక్ నూతన భవనానికి భూమి పూజ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాగరాజు, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్లతో కలిసి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ హయాంలో 1955 సంవత్స రంలో వరంగల్ పట్టణ నడిబొడ్డున సాంకేతిక విశ్వవిద్యాలయం వరంగల్ పాలిటెక్నిక్ కాలేజీ ప్రారంభమైందని అంత ప్రాచీన ప్రాముఖ్యత కలిగిన కళాశాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 70 సంవత్సరాల చరిత్ర కలిగిన పాలిటె క్నిక్ కళాశాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. 28 కోట్ల రూపాయలను మంజూరు చేయడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన తర్వాత పది సంవత్సరాల కాలంలో పాలిటెక్నిక్ కళాశాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాలకు సకల విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు, కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్, డాక్టర్ రాంప్రసాద్, పూర్వ విద్యార్థి సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈవి శ్రీనివాస్ రావు, మేకల అక్షయ్ కుమార్, శ్రీవిద్య, వేణు, వెంకన్న, రవితేజ, దయాకర్, కుమార్, శ్రీలేఖ, మాజీ ప్రిన్సిపల్ రామ్ నారాయణ, వెంకటనారాయణ, బోధన సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. 73

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి



**పరకాల ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి:**
పరకాల పట్టణ కేంద్రంలోని నూతన సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను శుక్రవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు దోహద పడతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కే నారాయణ యంపీడీవో పెద్ది ఆంజనేయులు, తహసీల్దార్ విజయలక్ష్మి. మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేష్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుష్మా. సబ్ రిజిస్ట్రార్ డి సృజన్ కుమార్, పరకాల టౌన్ సిఐ క్రాంతి కుమార్ మెప్మా డీఎంసీ యం రజితా రాణి మెప్మా పరకాల టీఎంసీ తడుగుల సతీష్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్. మెప్మా ప్రియదర్శిని పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు సరిత. రుక్మిణి .అమరావతి. పరంజ్యోతి .సాంబయ్య. గోవిందు కుమార్. మెప్మా ఆర్పీలు ఎస్ ఎస్ జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## పెద్ద రథంపై పురవీధులలో ఊరేగిన సీతారామ లక్ష్మణులు

**-రంగశాయిపేటలో వైభవంగా రథోత్సవం**

**వరంగల్ సిటీ, ఏప్రిల్11 (ప్రజాజ్యోతి):**
నగరంలోని రంగశాయి పేటలో గల చారిత్రక రామాలయంలో సీతారామ కళ్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉత్సవాల్లో ప్రధానమైన రథోత్సవం (పెద్ద రథం)పై శ్రీరామచంద్రమూర్తి భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల చార్యులు ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారి విగ్రహాలను రథం పైకి చేర్చారు. హనుమాన్, గరుడ, హంస, శేష వాహనాలతో పాటు ఆంజనేయ, లక్ష్మణ సమేతంగా సీతారాములు పెద్ద రథంపై మేళతాళాల మధ్య పురవీధులలో పర్యటించారు. పెద్దరథం ఆలయం నుండి బయలుదేరి భవాని శంకరాలయం, గాంధీ జంక్షన్, కటిక వాడ, కురుమ వాడ జెండా గద్దె నుండి తిరిగి ఆలయానికి చేరుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారికి మంగళ హారతులు, కట్న కానుకలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టారు. భక్తులంతా శ్రీరామ నామాన్ని జపిస్తూ తాళ్లతో రథాన్ని ముందుకు లాగుతూ పులకరించిపోయారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకటరమ రామకృష్ణ శాస్త్రి, వద్దిరాజు శ్యాంసుందర్రావు కుటుంబ సభ్యులు, కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, ఆలయ ఈవో ఎన్ వెంకట్రావు, శ్రీరామ కళ్యాణ ఉత్సవ కమిటీ బాధ్యులు, శ్రీరామ భజన మండలి సభ్యులు, మహిళా విభాగం బాధ్యులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సన్నబియ్యం పేరిట స్కాంగ్రెస్ అబద్ధపు ప్రచారం



**వరంగల్ తూర్పు ఏప్రిల్ 11ప్రజాజ్యోతి**
ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్సన్నబియ్యం పథకం విప్లవత్మకం,పేదల మనసులో పెద్దన్న మోదీపేదలంతా వినియోగిచుకోవాలి సన్నబియ్యం లబ్ధిదారు ఇంట్లో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ భోజనంవరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని దేశాయిపేట 12వ డివిజన్ లో రాగి రజిని ఇంట్లో సన్నబియ్యంతో వండిన అన్నంతో ఈరోజు గంట రవికుమార్ గారు మరియు బీజేపీ నాయకులు సహపంక్తి భోజనం చేశారు. గంట రవికుమార్ మాట్లాడుతూ సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని, లబ్దిదారుని ఇంట్లో అన్నం తింటుంటే నా సొంతింట్లో తిన్నట్టు అనిపిస్తుంది. సన్నబియ్యం పంపిణీతో పేదవాడి కుటుంబం ఆనందంతో పెద్దోలు తినే బియ్యం పేదోలు తింటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా పేదప్రజల కడుపు నింపడానికే 80 శాతనికి పైగా బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనారిటీ నిరుపేద ప్రజలు లబ్ధిపొందుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గడిచిన 5 సంవత్సరాలుగా కరోనా సమయం నుంచి దేశవ్యాప్తంగా ఉచిత బియ్యం పంపిణీకి సహకరిస్తుందని అన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**- పూలేకు భారతరత్న ఇవ్వాలి,- పూలే విగ్రహ కమిటీ భాద్యుల డిమాండ్**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** నగరంలోని 40వ డివిజన్ పరిధి కరీమాబాద్, ఉర్సు దర్గా ఆటో స్టాండ్ వద్ద గల మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ కమిటీ బాధ్యులు ఆడెపు నాగేష్, చీర భరత్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, కుమ్మరి సంఘం రాష్ట్ర నాయకులు ఆవునూరి కుమారస్వామి, చీర భరత్ కుమార్ హాజరై మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరపల్ల రవి మాట్లాడుతూ పూలే జాతికి చేసిన సేవలు చాలా గొప్పదని కొనియాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు ఐక్యమత్యంగా ఉన్నప్పుడే పూర్తి న్యాయం జరుగుతుందని అన్నారు. పూలే అంటరానితనం, విద్య గురించి ఎనలేని సేవ చేశారని అన్నారు. చీర భరత్ కుమార్ మాట్లాడుతూ పూలే మహారాష్ట్రలోని ఒక మాలి కుటుంబంలో పుట్టి అనేక అవమానాలను ఆటుపోట్లను ఎదుర్కొన్నారని, అమెరికాలో నల్ల జాతీయులపై వివక్షత అబ్రహం లింకన్ పోరాట స్ఫూర్తితో పూలే 1848వ సంవత్సరంలో మొట్టమొదటిసారిగా బాలికలకు పాఠశాల స్థాపించి విద్య నేర్పించాలని అదేవిధంగా, 1852వ సంవత్సరంలో అందులకు కూడా ఒక విద్యాలయాన్ని స్థాపించి ఎంతోమందిని చైతన్యవంతులు చేశాడని అన్నారు. మహారాష్ట్ర శాసనసభలో పూలేకి భారతరత్న ఇవ్వాలని తీర్మానం ఏకగ్రీవంగా జరిగిందని అదేవిధంగా మన తెలంగాణ పాటు అన్ని రాష్ట్రాలలోని శాసనసభలో ఏకగ్రీవ తీర్మానాలు చేసి పూలేకి భారతరత్న ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆడెపు నగేష్ మాట్లాడుతూ అంబేద్కర్ కు స్వయానా గురువు పూలే అని గుర్తుచేస్తూ సావిత్రిబాయి మరియు పూలే దేశానికి చేసిన సేవలు గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో 40 డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పూజారి విజయ్, గుడిమెల్ల వెంకటేశ్వర్లు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కడారి కుమార్, వనం కుమారస్వామి, మరుపల్ల గౌతం, గజ్జి సాంబయ్య, కుండే సదానందం, అడప శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నది..

**- మండల అబ్జర్వర్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి -టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి హనుమకొండ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్..**




**ఎల్కతుర్తి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం కు మండల అబ్జర్వర్. అనిమిరెడ్డి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనిమిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ. గత పది ఏళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతిస్తూ ఆ ప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ. ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గొర్రె మహేందర్. దామెర గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు ఠాగూర్ రామ్ సింగ్ ,మాజీ సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గొర్రె ఆదం,మాజీ ఉపసర్పంచ్ గొర్రె కొమురయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సాతూరి ప్రభాకర్, మాజీ వార్డు సభ్యులు కడారి రాజేందర్, సాతూరి సదానందం, గొర్రె సదానందం, మాజీ వార్డు సభ్యులు మద్దె రాములు లక్ష్మణ్,కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు భీమ్ రాజ, మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, గోడిశాల యాదగిరి గౌడ్, పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్,మహిళా అధ్యక్షురాలు సుష్మ రెడ్డి, ఎస్సీ సెల్. అధ్యక్షులు రత్నాకర్ ఓ బి సి మండల అధ్యక్షులు గోడిశాల నరేష్, శనిగారపు వెంకటేష్, పాక రమేష్, కందుకూరి రమేష్ చారి,గోడిశాల అర్జున్ గౌడ్, వెంకన్న, కుమార్, శ్రీకాంత్, సుబ్బు రజనీకాంత్, గడిపి నాగరాజు, వివిధ గ్రామాల అధ్యక్షులు మొదలగున వారు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

**-రాష్ట్ర మంత్రులు కొండ సురేఖ, ధనసరి అనసూయ (సీతక్క)**

**- మెగా జాబ్ మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మంత్రులు**

**- నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఉద్ఘాటన**



**వరంగల్ సిటీ, 11 ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):** నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అభిప్రాయపడ్డారు. వరంగల్ నగరంలోని బస్ స్టాండ్ ఎదురుగా గల ఏం కే నాయుడు కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సహచర మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క) తో కలిసి మంత్రి కొండా సురేఖ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రులు కొండా సురేఖ, సీతక్క, కలెక్టర్ లు పరిశీలించారు. తొలుత 17 మంది నర్సింగ్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మంత్రులు, కలెక్టర్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులకు గజమాలలు వేసి, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను ఉద్దేశించి మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్షతో ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని అన్నారు. తెలంగాణ రైజింగ్ ఇక ఆగదని, ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్‌గా మనం నిలిచామని మంత్రి తెలిపారు. నిరుద్యోగుల బాధలను గుర్తించే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 59 వేల వివిధ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరిగింది. ఒకే ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తెలంగాణలోని ప్రజా ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగం లోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 65 కి పైగా వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేంద ుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను సద్వినియో గం చేసుకోవాలని అర్హత ఉండి సాధించే సత్తా ఉంటే అవకాశాలు లభిస్తాయని అందివచ్చిన అవకాశాలను వదులు కోవద్దని జాబ్ ద్వారా ఆత్మసంతృప్తి లభిస్తుందని భవిష్యత్తులో ఉన్నతం గా ఎదగడానికి అప్ గ్రేడ్ కావడానికి ఇలాంటి ఉద్యోగాలు ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తాయని, ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. కంపెనీ ప్రతినిధులు మానవత దృక్పథంతో నిరుద్యోగ అభ్యర్థులకు అవసరం మేరకు శిక్షణ అందజేసి ఉద్యోగాలు ఇవ్వాలని తెలిపారు. నిరుద్యోగ సమస్యను పారద్రోలడానికి ఇలాంటి జాబ్ మేళా లు ఎంతగానో ఉపయోగపడతాయని, వరంగల్ జిల్లాలో ప్రాధాన్య క్రమంలో నియోజక వర్గాల వారిగా జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇప్పటికే పరకాల, భూపాలపల్లి నియోజక వర్గాల్లో జాబ్ మేళా లు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి కొండ సురేఖ తెలిపారు. మంత్రి వర్యులు ధననసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించడం చరిత్రాత్మకం అని మంత్రి సురేఖ ను అభినందించిన మంత్రి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది ఉద్యోగాల కోసమని రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగాల కోసం యువకులు పోరాడి సాధించుకున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడచిన సంవత్సర కాలంలో 59 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని కుటుంబ సభ్యులకు భారం కాకుండా ఈ ఉద్యోగాలు తోడ్పాటును అందిస్తాయని అన్నారు. సుమారు 11 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయని రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 14 వేల అంగన్వాడీ ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల వివరాలు సేకరిస్తున్నామని, అప్పటి వరకు ఖాళీగా ఉండకుండా ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతూనే ఇలాంటి జాబ్ ల ద్వారా ఉపాధి అవకాశాలు పొందాలని, నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ఎక్కడ ఉద్యోగ అవకాశం వచ్చినా సద్వినియోగం చేసుకోవాలని దీని ద్వారా పనిలో అనుభవం నైపుణ్యం లభిస్తుందని అన్నారు. ఏ ఉద్యోగం చేసిన ఉన్నత చదువులు చదువుకోవాలని అలా ఎంతోమంది కలెక్టర్లు గా ఉన్నత ఉద్యోగాలు సాధించారని, తల్లిదండ్రులకు నిరాశ కలిగించవద్దని, రాబోయే కాలం వరంగల్ జిల్లాకు స్వర్ణ యుగం అని సుధీర్ఘ కాలం పెండింగ్ లో ఉన్న మామునూరు ఎయిర్పోర్ట్ జిల్లాకు రావడం ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల సమష్టి కృషి కి నిదర్శనమని, రాబోయే కాలంలో వరంగల్ నగరానికి పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన జరగాలని, వరంగల్ నగరం పెద్ద ఎత్తున అభివృద్ధి జరగాలని హైదరాబాద్ తర్వాత రెండవ పెద్ద నగరంగా వరంగల్ ఉండాలనేదే ముఖ్యమంత్రి ఆకాంక్ష అని అన్నారు. వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి పయనించుటకు ముఖ్యమంత్రి వేల కోట్ల రూపాయలను కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, టాస్క్ సీఈఓ రెడ్డి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, పోశాల పద్మ కావేటి కవిత, బైరబోయిన ఉమా, బాల్నే సురేష్, బసవరాజు కుమారస్వామి, ఫుర్కాన్, బల్దియా అదనపు కమిషనర్ జోనా, జడ్పి సి ఈ ఓ రామ్ రెడ్డి, డిఆర్డిఏ కౌసల్య, సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, ఏంహెచ్ఓ డా. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల ప్రక్రియ వేగవంతం చేయాలి..

**- టిడిపి పరకాల నియోజకవర్గ బాధ్యుడు కందుకూరి నరేష్.**



**ఆత్మకూరు, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** నూతన రేషన్ కార్డుల ప్రక్రియ వేగవంతం చేయాలని టిడిపి పరకాల నియోజకవర్గ బాధ్యుడు కందుకూరి నరేష్ డిమాండ్ చేశారు. రేషన్ కార్డుల అప్లికేషన్ తీసుకొని ఆన్లైన్ ప్రక్రియ చేసిన తర్వాత కూడా జిల్లా కలెక్టర్లు, స్థానిక తహశీల్దార్లు రేషన్ కార్డుల పై క్లారిటీ ఇవ్వకపోవడం దురదృష్టకరం, గ్రామ పంచాయతీ సెక్రటరీలు ఫోన్లు చేసి, కొత్త రేషన్ కార్డుకు అప్లికేషన్ చేసుకున్న వారికి సమాచారం ఇస్తూ, మీకు ఇదివరకు మీ తల్లిదండ్రులతో కార్డు ఉందా ఉంటే మీరు అందులో నుండి మీ పేరును డిలీట్ చేసుకుంటేనే మీకు కొత్త రేషన్ కార్డు ఎంట్రీ అవుతుందని చెప్పడం జరుగుతుంది, కానీ దీనికి తెలిసిన విధంగా పంచాయతీ సెక్రెటరీ స్థానిక ఎమ్మార్వో గారిని ద్వారా సమాచారం అడగగా డిలీట్ చేసిన తర్వాత కొత్త రేషన్ కార్డు అప్రూవల్ వస్తుందో.. రాదో.. మాకు కూడా తెలియదు అందుకే మేము కూడా ఎవరికి గట్టిగా చెప్పడం లేదని స్థానిక ఎమ్మార్వో తెలుపడం బాధ కరమైన విషయం అన్నారు. గతంలో జరిగిన విషయం కూడా వారికి ఒకటి విన్నవించడం జరిగింది. ఒక వ్యక్తి తన రేషన్ కార్డులో పేరు డిలీట్ చేస్తే కొత్త దానిలో ఎంటర్ అయితే గత ప్రభుత్వం లో చేసుకున్న కూడా ఇప్పటివరకు ఎడిట్ ను ఎంటర్ చేసే ఆప్షన్ లేక ఆ వ్యక్తి అటు కాకుండా ఇటు కాకుండా అసలు రేషన్ కార్డు లేని వ్యక్తిగా అయిపోయాడని గౌరవ ఎమ్మార్వో గారికి వివరించడం జరిగింది. దీనిపై పూర్తి సమీక్ష సమావేశం నిర్వహించి కలెక్టర్ తో లేదా పౌరసరపరల శాఖ మంత్రి తో చర్చించిన తర్వాత దీనికి ఒక సులభమైన మార్గాన్ని తీసుకువస్తారని ఆశిస్తున్నాం. ఒక గ్రామంలో ఒక వ్యక్తి మరణిస్తే వారిని మరణ సర్టిఫికెట్ ద్వారా ఓటర్ నమోదు రేషన్ ద్వారా తీసివేయడం జరుగుతుంది. ఏ విధంగా కొత్త రేషన్ కార్డు ఇచ్చిన తర్వాత పాత రేషన్ కార్డు నుంచి ఆటోమేటిక్గా ఎడిట్ చేయవచ్చు కదా నీపై మీరు కొంచెం పూర్తిస్థాయిలో పునరాలోచించి ప్రజలు ఇబ్బందులకు కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే నివాళులర్పించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**దామెర, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):**
మహాత్మ జ్యోతిరావు పూలే కు దామెర యూత్ కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి సూచనలతో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు దామెర మండల అధ్యక్షుడు నల్ల సుధాకర్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే కు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నల్ల సుధాకర్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన జన బాంధవుడు సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్యం స్ఫూర్తి ప్రదాతగా జ్యోతిబాపూలే నిలిచారు జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కార్యదర్శి దామెర రతన్, పోలేపక ప్రశాంత్, బాగాది రమేష్, దామెర సతీష్, సిలువేరు అనిల్, సిలువేరు రణధీర్, గోవింద్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండల కేంద్రంలో జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



**ఆత్మకూరు, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):**
ఆత్మకూరు మండల కేంద్రంలో జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు మాజీ సర్పంచి పర్వతగిరి రాజు, మండల యూత్ అధ్యక్షుడు తనుగుల సందీప్, గ్రామ పార్టీ అధ్యక్షులు భయ్యా కుమార్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, మాజీ ఉప సర్పంచ్ మిర్యాల కుమార్, యూత్ జనరల్ సెక్రెటరీ, దామెర రాజు, ఆత్మకూరు యూత్ వైస్ ప్రెసిడెంట్ మంగ రాజు, దుప్పటి గణేష్, గుండెబోయినశ్యామ్, వడ్డేపల్లి ప్రసాద్, కేదారి, మస్తుర్తి రవి పాల్గొన్నారు.

## ఏప్రిల్ నెలలో పోషణ పక్షం..

**-అంగన్వాడి టీచర్ అంబాల విజయ ఆధ్వర్యంలో...**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం అంగన్వాడి మొదటి కేంద్రంలో అంగన్వాడి టీచర్ అంబాల విజయ పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 8వ తారీకు నుండి 22వ తారీకు వరకు పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా మొదటగా వ్యక్తిగత ఆరోగ్య పరిశుభ్రత అన్నం తినే ముందు తిన్న తర్వాత చేతులను సబ్బుతో శుభ్రపరుచుకోవాలని పిల్లలకు తల్లులకు సూచించారు గర్భవతులకు సరైన ఆరోగ్యం పోషణ గురించి తెలియజేస్తూ విటమిన్స్ ఐరన్ కాల్షియం ఎక్కువగా ఉండే పండ్లు పాలు ఆకుకూరలు కూరగాయలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని మొలకెత్తిన విత్తనాలను తినాలని తెలిపారు ప్రతి నెల క్రమం తప్పకుండా ఆరోగ్య పరిక్షలు చేయించుకోవాలని గర్భిణీ స్త్రీలకు వెయ్యి రోజులు చాలా ముఖ్యమైనవిగా గుర్తించాలని యోగా లాంటి వ్యాయామం చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని ప్రసవించిన అనంతరం బాలింతలు గంటలోపు పిల్లలకు ముర్రు పాలు పట్టించాలని ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటాయని తెలిపారు 7 నెలల పిల్లలకు అన్నప్రాసన చేసిన తర్వాత తల్లిపాలతో పాటు మెత్తటి ఆహారాన్ని ఇవ్వాలని పిల్లల వయస్సు పెరిగే కొద్దీ కొలత గిన్నె తో ఆహారాన్ని అందించాలని మొక్కకు రోజు నీరు ఎంత అవసరమో పిల్లలకు ప్రతిరోజు సమతుల్య ఆహారం అంతే అవసరం ఉంటుందని జీరో నుండి ఐదు సంవత్సరాల వయసు వరకు పిల్లలను ప్రతి నెల అంగన్వాడీలో బరువులు తీయించాలని అంగన్వాడి సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అంబాల విజయ ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు అంబాల రూప అంబాల జమున పంగ మరియ అంబాల సుమలత అంబాల సుకన్య ఆయా పిల్లలు పాల్గొన్నారు.

# ఘనంగా198వ మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



**భీమదేవరపల్లి ఏప్రిల్ , 11(ప్రజాజ్యోతి):**
మండల మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్వర్యంలో ఘనంగా శుక్రవారం మండలంలోని భీమదేవరపల్లి,ముల్కనూరుగ్రామం ప్రజా గ్రంధాలయం, కొత్తపెల్లి వద్ద మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ సభా అధ్యక్షుడిగా మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొలుగూరి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు , పలువురు వక్తలు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే చేసిన సేవలను,కృషి సంఘ సేవా కొనియాడారు. కుల వ్యవస్థ ప్రతిపాదిక సమాజగ ఉన్న సమయంలో అతి సామాన్యమైన విషయంగా ఉన్నప్పుడు దానివల్ల ఎదురైన కష్ట నష్టాలను ఓర్చుకొని ముందుకు సాగటం అంతా సులభం కాదు. మహాత్మ జ్యోతిరావు పూలే కోట్లాదిమంది గుండెల్లో నిలిచి ఉన్నాడు. మన సమాజానికి పునాదిరాళ్లుగా నిలిచిన వర్గాల ఉన్నతి కోసం పాటుపడ్డ మహా వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పూలే రాసిన గులాం గిరిలోని భావాలు కొన్ని కోట్ల మందిలో ఆలోచనలు రేకెత్తించాయి తన జీవితం మొత్తం నిమ్న కులాలకు ఆత్మగౌరవం కోసం పోరాడిన పూలే అగ్రకుల ఆధిపత్యం వల్ల బానిసలుగా మారిన వారు బానిసత్వమే తమ జీవనమనే అమాయక భావాలలో ఉన్న వారిలో చైతన్యాన్ని నింపిన మహనీయుడు. దేశంలో సామాజిక విప్లవ జ్వాలలను రగిలించిన మొదటి వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే దేశంలో మొట్టమొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే. పూలే దంపతులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్నభ్యర్థి ఇవ్వాలి. పూలే దంపతులు కలలుగన్న సత్యం సమానత్వం కోసం ప్రతిని ప్రతి ఒక్కరు ప్రతిన బోనాలు అప్పుడే వారి కలలు కన్న సమాజాన్ని సాధించగలుగుతాం. . ఈ కార్యక్రమ ంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్ , మాట్ల వెంకటస్వామి ,పసునూరి కరుణాకర్ ,డా.ఎదులాపురం తిరుపతి ,మాజీ ఎంపీ పి కోడూరి సరోజన, ముల్కనూరు మాజీ ఎంపీటీసీ బొల్లంపెల్లి రమేష్ , ముల్కనూరు మాజీ సర్పంచ్ మాడ్గుల కొమ్మురయ్య, బొల్లంపెల్లి రాజు ,దళితసంఘ నాయకులు రేణుకుంట్ల బిక్షపతి , వేముల జగదీష్ , కొమ్ముల రవీంధర్ ,సిద్ధమల్ల రమేష్ , గడిపె అరుణ్ కుమార్, నాగిళ్ల చందర్,వివిధ గ్రామాల నుండి వచ్చిన దళిత బహుజనుల నాయకులు ,మండల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు , అధరి రవి, కొత్తపల్లి మాజీఎమ్.పి .టీసీ మండల సురేందర్, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, మార్పంటి మహేందర్ రెడ్డి ,చిధురాల స్వరూప, గజ్జల రమేష్, సురేష్ ,చిదురాల,అంబేద్కర్ సంఘం నాయకులు మాడ్గుల అజిత్ ,తదితరులు పాల్గొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం కొత్తపల్లిలో ఘనంగా నిర్వహించడం జరిగింది జ్యోతిరావు పూలే సూచించిన మార్గం నడవాలని జ్యోతిరావు పూలే ఆదర్శాలను ఆదర్శాలను ముందు తీసుకెళ్లాలని కార్యక్రమం లో పెద్దలు కోరారు ఈ కార్యక్రమంలో కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, మాజీ సర్పంచులు పత్తి పాక కొమురవెల్లి, అదరి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మండల సురేందర్, రిటైర్డ్ డిఎస్పి చందు పట్ల రాజిరెడ్డి, కూన బిక్షపతి, గుడిగందుల రాజయ్య, నాయిని మొగిలి, కుదురుపాక సాధన ,నడిగుడ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.

**రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం అమ్ముకోవాలి -ఏపిఎం దేవానంద్**



**భీమదేవరపల్లి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి....**
రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఏపిఎం దేవానంద్ అన్నారు. శుక్రవారం మండల లోని కొత్త కొండలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలైన ఐకేపీ సెంటర్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతుల ధాన్యం కు ప్రభుత్వ మద్దతు ధరను వర్తిస్తుందని అన్నారు., రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. అమ్మిన 48 గంటలలో రైతులకు డబ్బులు చెల్లిస్తామన్నారు. ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగు తున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ సుమలత, , సీసీ సదానందం, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, సెంటర్ ఇన్చార్జి వివో ఏ సోనీ, అధ్యక్షురాలు కోతి తిరుపతమ్మ , తారమ్మ, రైతులు కొమురయ్య ప్రభాకర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం.

**తల్లిపాల ప్రాముఖ్యత పోషక విలువలు.**
**పోషణ-పక్షం కార్యక్రమంతో పిల్లలకు బాలింతలకు పిల్ల తల్లులకు గర్భిణీలకు అవగాహన కార్యక్రమం**
**అంగన్వాడి టీచర్ సుకినే మాలతి**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)**
పిల్లలు పోషకాహారం తింటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు అంగన్వాడీ టీచర్స్ సుకినే మాలతి ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ. పౌష్టికాహారం పిల్లలు మరియు బాలింతలకు 1000 ప్రాముఖ్యతను తెలియ చేసామని తల్లిపాలు ప్రాముఖ్యత 6 నెలలు దాటిన పిల్లలు పోషకాహారం తీసుకోవాల్సి జాగ్రత్తలపై పోషణ పక్షం చిత్రపటం వేసి అంగన్వాడి పిల్లలకు మరియు బాలింతలకు పిల్ల తల్లులకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం చేపట్టామని తెలిపారు.



## తృటిలో తప్పిన రోడ్డు ప్రమాదం పలువురు కి గాయాలు



**భీమదేవరపల్లి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి..**
మండలంలోని కొత్తపెల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు గాయపడగా డ్రైవర్ పరార్ అయిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలం లోని కొత్తపల్లి గ్రామ శివారులో పెనురోడ్డు ప్రమాదం తప్పింది. గ్రామ శివారులోని ప్రధాన రహదారి పై వెళ్తున్న కారును మరొక కారు వెనుక నుండి వేగంగా ఢీకొట్టడంతో కారు పల్టీలు కొట్టి పక్కనే పొదల్లోకి దూసు కెళ్లింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వెనుక నుండి కారును బలంగా ఢీ కొట్టిన మరొక కారు డ్రైవర్ అక్కడి నుండి పరారయ్యాడు. ప్రమాదంలో రెండు కార్లు దెబ్బ తిన్నాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.